ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
మంగళవారం 25 ఆగస్టు 2026 www. praja jyothi news.com పేజీలు:17



2 లో

## అక్రమ రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత

# "పల్లె పల్లెకు" పొన్నం అన్నపల్లె పల్లెలో ప్రజా పాలన కార్యక్రమం

- అర్హులందరికీ చేయూత పించన్లు
- ఆయిల్‌ఫామ్ సాగు పై రైతులు దృష్టి సారించాలి
- గతంలో సేకరించిన భూములపై చర్చించి నిర్ణయం
- మంత్రి పొన్నం ప్రభాకర్




**చిగురుమామిడి/ఆగస్టు 24, ప్రజా జ్యోతి,**

చిగురుమామిడి మండలం లోని కొండాపూర్, నవాబుపేట, ఇందుర్తి, ఓగులాపూర్, గునుకుల పల్లె, గ్రామాల్లో సోమవారం పల్లె పల్లెకు పొన్నం అన్న పల్లె పల్లెలో ప్రజా పాలన కార్యక్రమం రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామాల అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజల సమస్యలపై అధికారులతో సమీక్షనిర్వహించారు. మిగతా 2 లో




## గ్రామల సరిహద్దులను నిర్ణయించండి....

- గతంలో ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదు...
- మాజీ ఉప సర్పంచ్ మేడి శ్రీనివాస్..

**రామడుగు, ఆగస్టు 24 (ప్రజా జ్యోతి)**

గ్రామ సరిహద్దులను నిర్ణయించండి అంటూ గుండి గ్రామ తాజా మాజీ ఉప సర్పంచ్ మేడి శ్రీనివాస్ సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామడుగు మండలంలోని గుండి,గోపాలరావుపేట గ్రామాల మధ్య చాలా సంవత్సరాలుగా సరిహద్దుల సమస్య కొనసాగుతూ మిగతా 2 లో



## 22ఎ సమస్యపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది:

- ప్రతిపక్షాల ధర్నాలు రాజకీయ లబ్ధి కోసమే:
- సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**కరీంనగర్ టౌన్ ఆగస్టు 24 (ప్రజా జ్యోతి )**

22ఎ సమస్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి వచ్చిన వెంటనే రెవెన్యూ మంత్రి, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటుంటే ప్రతిపక్షాలు ధర్నాలు, ఆందోళనల పేరుతో రాజకీయ లబ్ధి పొందాలని చూడటం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు.తన కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరేందర్ రెడ్డి మాట్లాడుతూ..22ఎ పరిధిలో ఉన్న సమస్యలపై కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. మిగతా 2 లో

# ప్రజావాణి అర్జీలపై నిర్లక్ష్యం వద్దు: జగిత్యాల జిల్లా అధిపతి బి. సత్యప్రసాద్ హెచ్చరిక




**జగిత్యాల టౌన్, ఆగస్టు 24 (ప్రజా జ్యోతి):**

జగిత్యాల జిల్లా ప్రజావాణి వేదికగా అందుతున్న ప్రజల విన్నపాలపై అధికారులు తక్షణమే స్పందించి, విచారణను వేగవంతం చేయాలని జిల్లా అధిపతి బి. సత్యప్రసాద్ కచ్చితమైన ఆదేశాలు జారీ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన అర్జీల స్వీకరణ కార్యక్రమంలో ఆయన స్వయంగా పాల్గొని బాధితుల నుండి 53 వినతులను స్వీకరించారు. దూర ప్రాంతాల నుండి, వివిధ మండలాల నుండి ఆశతో వచ్చే ప్రజల సమస్యల పట్ల అధికారులు సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని, దరఖాస్తులను ఎక్కడికక్కడ నిలిపివేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు సకాలంలో అందడమే లక్ష్యంగా యంత్రాంగం పనిచేయాలని ఆయన ఉద్ఘాటించారు. అయితే, జిల్లాలో దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ నత్తనడకన సాగుతోందని ప్రజావాణి తాజా నివేదిక ద్వారా స్పష్టమవుతోంది. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా మొత్తం 182 దరఖాస్తులు వివిధ కారణాల వల్ల నిలిచిపోగా, అందులో దాదాపు సగానికి పైగా అంటే 93 అర్జీలు నెల రోజులు గడిచినా మోక్షం కలగకపోవడం గమనార్హం. ముఖ్యంగా జిల్లా పంచాయతీ కార్యాలయంలో అత్యధికంగా 28 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా, జగిత్యాల పురపాలక సంఘంలో 23, జిల్లా నీటి పారుదల శాఖలో 17, భూమి రికార్డుల విభాగంలో 15 అర్జీలు పెండింగ్‌లో ఉన్నాయి. వీటితో పాటు మెట్‌పల్లి పురపాలక సంఘం పరిధిలో 10, కోరుట్ల పురపాలక సంఘంలో 9, జిల్లా పరిపాలనాధికారి కార్యాలయంలో 9, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థలో 9 దరఖాస్తులు పరిష్కారానికి నోచుకోకుండా మిగిలిపోయాయి. నెల రోజులు దాటిన ఈ దరఖాస్తులన్నింటినీ ప్రత్యేక ప్రాధాన్యతగా తీసుకుని త్వరగా ముగించాలని, బాధితులకు స్పష్టమైన సమాచారం చేరవేయాలని అధికారులను జిల్లా అధిపతి ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు జిల్లా అధిపతి బి. ఎస్. లత, జిల్లా రెవెన్యూ అధికారి ప్రసాద్ మరియు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## “పల్లె పల్లెకు“ పొన్నం అన్నపల్లె పల్లెలో ప్రజా పాలన కార్యక్రమం

మొదటిపేజీ తరువాయి

ఆయిల్‌ఫామ్ సాగుతో రైతులు అధిక ఆదాయం పొందే అవకాశం ఉందని, ఇందుర్తి గ్రామ రైతులు పెద్ద ఎత్తున ఆయిల్‌ఫామ్ సాగువైపు అడుగులు వేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఎకరాకు సుమారు రూ.1.50 లక్షల వరకు ఆదాయం పొందే అవకాశం ఉందని తెలిపారు. మంత్రి పిలుపుతో ఇందుర్తి గ్రామానికి చెందిన రైతులు సానుకూలంగా స్పందించి దాదాపు 100 ఎకరాల్లో ఆయిల్‌ఫామ్ సాగు చేపట్టేందుకు ముందుకొచ్చారు. రైతులను మంత్రి అభినందించారు. ఆయిల్‌ఫామ్‌తో పాటు నువ్వులు, వేరుశనగ, ఆముదం తదితర పంటల సాగుపై కూడా రైతులు దృష్టి సారించాలని మంత్రి సూచించారు. వ్యవసాయంలో వైవిధ్యాన్ని పెంచుకుని అధిక ఆదాయం సాధించే దిశగా రైతులు ముందుకు సాగాలని కోరారు. గ్రామంలోని ప్రతి ఇంటికి సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకునేలా ప్రజలు ముందుకు రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ఇందుర్తి గ్రామ అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకుంటానని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను అధికారుల సమన్వయంతో పరిష్కరించేందుకు ‘పల్లె పల్లెకు పొన్నం అన్న’ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని మంత్రి సూచించారు. వ్యాధుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఆరోగ్యమే మహాభాగ్యమని పేర్కొన్నారు. గ్రామస్తులు వ్యక్తిగత సమస్యలతో పాటు సామాజిక సమస్యలపై మంత్రికి వినతి పత్రాలు సమర్పించారు. గత ప్రభుత్వం తోటపల్లి రిజర్వాయర్ నిర్మాణం పేరుతో సేకరించిన భూములకు సంబంధించిన అంశాన్ని రైతులతో కలిసి చర్చించి పరిష్కార దిశగా నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ముంపునకు గురైన భూముల్లో పండించిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. రైతులకు ఎరువుల కొరత లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. అర్హులైన వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, బోదకాలు బాధితులు సహా పింఛన్లకు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఇల్లు లేని అర్హులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. గ్రామాల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గునుకులపల్లి గ్రామంలో సబ్ మార్కెట్ యార్డు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. అలాగే గ్రామానికి అంగన్‌వాడీ కేంద్రం మంజూరు చేయిస్తానని తెలిపారు. గ్రామస్తులు అందరూ కలిసికట్టుగా గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకోవాలని పేర్కొన్నారు. గ్రామంలో సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వివో బిల్డింగ్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు, రైతులు తమ పొలాల్లో ఫామ్ పాండ్లు నిర్మించుకోవాలని మంత్రి సూచించారు. వర్షపు నీటిని ఒడిసి పట్టడం ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని, బావులు, బోర్లు ఎండిపోకుండా నీటి లభ్యత మెరుగుపడుతుందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. గ్రామస్తులంతా కలిసికట్టుగా గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవో షర్మిల డిపిఓ జగదీశ్వర్ హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి తహసిల్దార్ కనకయ్య ఎంపీడీవో రామ్మోహన చారి, మండల వ్యవసాయ అధికారి పున్నమ్ చందర్, పశు వైద్య అధికారులు సాంబ రావు, వేణుగోపాల్ రెడ్డి, వైద్య అధికారి సంతోష్,గ్రామ సర్పంచ్లు, మార్కరాజు, గూళ్ల రజిత, చింతపూల నరేందర్, గడ్డం రమదేవి,గునుకుల మధుసూదన్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అందే సురేష్, మాజీ జెడ్పిటిసి గికురు రవీందర్, ఆయా గ్రామాల వార్డు సభ్యులు,వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 22m సమస్యపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది:

మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి, రెవెన్యూ మంత్రి ఇప్పటికే అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని, సమస్యను త్వరితగతిన పరిష్కరించే దిశగా అధికారులు పనిచేస్తున్నారని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భూ సమస్యలు పెద్దఎత్తున పెరిగాయని నరేందర్ రెడ్డి ఆరోపించారు. ధరణి పేరుతో అనేక మంది ప్రజలు ఇబ్బందులకు గురయ్యారని, భూ వివాదాలు, భూ కబ్జాలకు సంబంధించిన ఆరోపణలు అప్పటి పాలనలో వెలుగుచూశాయని విమర్శించారు. ఇప్పుడు అదే పార్టీ నాయకులు 22ఎ సమస్యపై మొసలి కన్నీరు కారుస్తూ రాజకీయ డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు. 22ఎ పరిధిలో ఉన్నవారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రజల పక్షాన నిలబడి ఉందని, అధికారులు సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. బాధితులు ఎవరూ ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని, ప్రభుత్వంపై నమ్మకం ఉంచాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో కుర్ర పోచయ్య, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, ముక్క భాస్కర్, అస్థాపురం రమేష్, మామిడి సత్యనారాయణ రెడ్డి, భారీ, బషీర్, మిరాజ్, తోట అంజయ్య, లక్కిరెడ్డి కిరణ్ రెడ్డి, పెద్దిగారి తిరుపతి, బత్తుల రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామల సరిహద్దులను నిర్ణయించండి....

మొదటిపేజీ తరువాయి

ఉన్నదని ఈ సమస్య శాశ్వతంగా పరిష్కారం కాకపోవడం వల్ల గుండి గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అంతేకాకుండా ముఖ్యంగా గుండి గ్రామపంచాయతీ పరిధిలోకి రావాల్సిన గృహాలకు సంబంధించినటువంటి పనులు ఇతర ఆదాయం రాకుండా గ్రామపంచాయతీకి తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. ఇట్టి సమస్యపై గతంలో పలుమార్లు సంబంధిత అధికారులకు ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం లభించలేదని అన్నారు. ఇప్పటికైనా స్పందించి సరిహద్దులను ఏర్పాటు చేయాలని కోరారు.

## అక్రమ రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత

మొదటిపేజీ తరువాయి

**గంభీరావుపేట ఆగస్టు 24 (ప్రజా జ్యోతి)**

అనుమతి లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకొని నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ శ్రీకాంత్ సోమవారం తెలిపారు. గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామ నుండి వెళ్తున్న నర్మద గ్రామానికి చెందిన ఇసుక ట్రాక్టర్ ను పట్టుకున్నట్లు వివరించారు. పట్టుబడ్డ ఇసుక ట్రాక్టర్ ను సోమవారం స్వాధీనం చేసుకొని నిందితుడు ఒరగంటి ఎల్లయ్యను రిమాండ్ కు తరలించినట్లు వెల్లడించారు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుక అక్రమరవాణా చేస్తే చర్యలు తప్పవని ఎస్సై సిహెచ్. శ్రీకాంత్ హెచ్చరించారు.



# ఎలినో ప్రభావం ఉన్నా...

# సాగులో తగ్గేదేలే!



- అంచనాలను తలకిందులు చేసిన రైతాంగం
- 2.15 లక్షల ఎకరాల్లో వరి.. 52 వేల ఎకరాల్లో పత్తి సాగు
- ఆలస్యమైనా ఊపందుకున్న వర్షాలు- ఖరీఫ్‌పై సజీవంగా రైతుల ఆశలు- చెరువులు, కుంటల్లోకి చేరిన నీరు
- సాగునీటిపై అధికారుల భరోసా

**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 24, ప్రజాజ్యోతి**

ప్రకృతి పరిస్థితులు అనుకూలంగా ఉండవని హెచ్చరికలు... ఎలినో ప్రభావంతో వర్షాలు తగ్గే అవకాశం ఉందన్న అధికారుల సూచనలు... సాగునీటి కొరత తలెత్తవచ్చన్న ఆందోళనలు... అయినా పెద్దపల్లి జిల్లా రైతాంగం వెనక్కి తగ్గలేదు. "వ్యవసాయం మా నమ్మకం.. పంటలు పండించడం మా పని.. సాగులో తగ్గేదేలే" అంటూ తమ అనుభవాన్ని నమ్ముకుని ఖరీఫ్ సాగును కొనసాగించారు. వర్షాలు ఆలస్యమైనా, మధ్యలో అడపాదడపా కురిసిన వానలు రైతులకు ఊరటనిచ్చాయి. దీంతో జిల్లాలో ఖరీఫ్ సాగు దాదాపు పూర్తిస్థాయిలో కొనసాగడం విశేషం.ఎలినో ప్రభావంతో ఈసారి వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటల వైపు రైతులు మొగ్గుచూపాలని వ్యవసాయ శాఖ అధికారులు ముందుగానే సూచించారు. అయితే జిల్లాలోని రైతులు మాత్రం తమ సంప్రదాయ పంటల సాగుకే ప్రాధాన్యం ఇచ్చారు. ముఖ్యంగా వరి సాగు విస్తీర్ణాన్ని గత ఏడాదితో పోలిస్తే గణనీయంగా తగ్గించకుండా సాగు చేపట్టడం రైతుల ధైర్యానికి నిదర్శనంగా నిలుస్తోంది.

**2.78 లక్షల ఎకరాల్లో ఖరీఫ్ సాగు**

పెద్దపల్లి జిల్లాలో మొత్తం సాగు విస్తీర్ణం 2,78,650 ఎకరాలు. ఈ ఖరీఫ్ సీజన్‌లో దాదాపు ఇదే స్థాయిలో పంటల సాగు కొనసాగుతోంది. గత ఏడాది సుమారు 2.15 లక్షల ఎకరాల్లో వరి సాగు చేయగా, ఈ ఏడాది కూడా దాదాపు 2,15,500 ఎకరాల్లో వరి సాగు చేపట్టారు.వరి తర్వాత జిల్లాలో పత్తి కూడా ప్రధాన పంటగా కొనసాగుతోంది. సుమారు 52 వేల ఎకరాల్లో పత్తి సాగు చేపట్టినట్లు వ్యవసాయ శాఖ గణాంకాలు సూచిస్తున్నాయి. దీంతో ఎలినో ప్రభావంపై ఉన్న భయాందోళనలను పక్కనపెట్టి రైతులు ఖరీఫ్ సాగును కొనసాగించినట్లు స్పష్టమవుతోంది.ఇక 886 ఎకరాల్లో మొక్కజొన్న, 113 ఎకరాల్లో ఆయిల్‌పామ్, 25 ఎకరాల్లో కంది, 31 ఎకరాల్లో పెసర, 11 ఎకరాల్లో మినుములు, 13 ఎకరాల్లో అలసంద తదితర పంటలను సాగు చేశారు. వీటితో పాటు సుమారు 9,850 ఎకరాల్లో ఉద్యానవన పంటలు సాగులో ఉన్నాయి.

**ఆలస్యమైనా.. ఆదుకున్న వానలు**

ఖరీఫ్ ప్రారంభంలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. ఎలినో ప్రభావం కారణంగా వర్షపాతం తగ్గే అవకాశం ఉందన్న అంచనాలు కూడా వారిని మరింత కలవరపెట్టాయి. ఈ నేపథ్యంలో నీటి వినియోగం తక్కువగా ఉండే పంటలను సాగు చేయాలని అధికారులు రైతులకు అవగాహన కల్పించారు.అయితే ప్రకృతి పరిస్థితులు క్రమంగా మారాయి. ఆలస్యమైనా వర్షాలు కురవడం ప్రారంభమైంది. అడపాదడపా కురిసిన వర్షాలతో పొలాల్లో తేమ పెరగడంతో రైతులు సాగు పనులను వేగవంతం చేశారు. ఇప్పటికే వేసిన పంటలకు కూడా ఈ వర్షాలు కొంతమేర ప్రాణం పోశాయి.వర్షాల కోసం ఎదురు చూసిన రైతులకు తాజా వానలు ఊరటనివ్వడంతో ఖరీఫ్ పంటలపై ఆశలు మళ్లీ చిగురించాయి.వరి సాగుపై తగ్గని నమ్మకం పెద్దపల్లి జిల్లాలో రైతులకు వరి ప్రధాన పంట. నీటి వనరులు అందుబాటులో ఉండటం, వరి సాగుపై రైతులకు ఉన్న అనుభవం, ధాన్యానికి మార్కెట్ ఉండటం వంటి కారణాలతో ప్రతి సీజన్‌లోనూ వరి సాగుకు రైతులు ప్రాధాన్యం ఇస్తున్నారు.ఈసారి నీటి కొరత ఉండొచ్చన్న హెచ్చరికలు వచ్చినప్పటికీ వరి సాగు విస్తీర్ణంలో పెద్దగా మార్పు రాకపోవడం గమనార్హం. "వానలు వస్తే ప్రకృతి ఆదుకుంటుంది.. చివర్లో నీటి అవసరం ఏర్పడితే ప్రాజెక్టుల నుంచి నీరు వస్తుంది" అన్న నమ్మకంతో రైతులు వరి సాగుకు ముందుకు సాగారు.

**వ్యవసాయమే జీవనాధారం...**

పెద్దపల్లి జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం ప్రధాన జీవనాధారంగా ఉంది. వరి, పత్తితో పాటు మొక్కజొన్న, కంది, పెసర, కూరగాయలు, ఉద్యానవన పంటలు సాగు చేస్తున్నారు.జిల్లాలో గోదావరి, మానేరు తదితర నదులతో పాటు పలు వాగులు, చెరువులు, కుంటలు ఉన్నాయి. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు, ఎల్లంపల్లి ప్రాజెక్టు వంటి ప్రధాన నీటి వనరులు కూడా సాగుకు కొంతమేర అండగా నిలుస్తున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు అందుబాటులోకి రావడంతో సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని రైతులు ఆశించినప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల్లో దాని పూర్తి ప్రయోజనం అందకపోవడంపై రైతుల్లో కొంత నిరాశ ఉంది.

**చెరువులు, కుంటలకు జలకళ**

భారీ వర్షాలు కురవకపోయినా ఇటీవలి వర్షాలతో జిల్లాలోని పలు చెరువులు, కుంటలు, చిన్న నీటి వనరుల్లోకి నీరు చేరింది. దీంతో భూగర్భ జలాలపై కూడా కొంత సానుకూల ప్రభావం ఉంటుందని రైతులు భావిస్తున్నారు."ఖరీఫ్ పంట చేతికి వస్తే చాలు.. రబీ సంగతి తర్వాత చూద్దాం" అన్న ధోరణిలో ప్రస్తుతం రైతులు ఉన్నారు. ప్రస్తుత వర్షపాతం కొనసాగితే ఖరీఫ్ పంటలకు పెద్దగా ఇబ్బంది ఉండకపోవచ్చన్న ఆశాభావం వారిలో వ్యక్తమవుతోంది.చివరి దశలో నీటి అవసరం ఏర్పడితే శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి సాగునీటిని విడుదల చేస్తారన్న నమ్మకం కూడా రైతుల్లో ఉంది.

**ఎరువుల కొరత లేదు ..డీఏవో శ్రీనివాస్**

జిల్లాలో ఈ ఏడాది కూడా రైతులు పూర్తిస్థాయిలో పంటలు సాగు చేశారని, అందుకు అనుగుణంగా అవసరమైన ఎరువులను ముందుగానే సిద్ధంగా ఉంచామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ తెలిపారు.ప్రస్తుతం జిల్లాలో ఎరువుల కొరత లేదని, భవిష్యత్తులోనూ రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రస్తుతం నెలకొన్న వాతావరణ పరిస్థితులను బట్టి ఖరీఫ్



పంటలకు సాగునీటి పరంగా కూడా ఇబ్బందులు తలెత్తే అవకాశం తక్కువగా ఉందని ఆయన పేర్కొన్నారు.



**రైతు నమ్మకమే బలం**

ఎలినో ప్రభావం, వర్షాల ఆలస్యం, నీటి లభ్యతపై సందేహాలు... ఇలా ఎన్నో ప్రతికూల పరిస్థితులు ఎదురైనా పెద్దపల్లి రైతాంగం మాత్రం సాగు విషయంలో వెనక్కి తగ్గలేదు. వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ, అందుబాటులో ఉన్న నీటి వనరులను వినియోగించుకుంటూ పంటలను కాపాడుకునేందుకు ప్రయత్నిస్తోంది.ప్రకృతి పరీక్షించినా.. పంటపై నమ్మకం మాత్రం సడలలేదు. వాన కోసం ఎదురుచూసిన రైతుకు ఆకాశం కరుణించడంతో ఖరీఫ్‌పై ఆశలు మళ్లీ చిగురించాయి. ఇప్పుడు ఆ ఆశలను దిగుబడులుగా మార్చుకోవడమే రైతు ముందున్న లక్ష్యం."మేం సాగు చేస్తాం అంతే... తగ్గేదేలే!" అన్న రైతుల ధీమా ఈ ఖరీఫ్ సీజన్‌లో పెద్దపల్లి జిల్లాలో స్పష్టంగా కనిపిస్తోంది.

- దొమ్మటి రాజేష్

# విద్యార్థుల భద్రతే లక్ష్యం.. డ్రైవర్లకు యూనిఫామ్‌లు అందజేత

## - రహదారి భద్రతపై డ్రైవర్లకు అవగాహన

**సుల్తానాబాద్, ఆగస్టు 24 (ప్రజా జ్యోతి):**

విద్యార్థుల సురక్షిత ప్రయాణానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తూ ఇండియన్ పబ్లిక్ పాఠశాల యాజమాన్యం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా పాఠశాలలో పనిచేస్తున్న డ్రైవర్లకు యూనిఫామ్‌లను అందజేయడంతో పాటు రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. పాఠశాల చైర్మన్




మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ కార్యక్రమంలో పాల్గొని డ్రైవర్లకు యూనిఫామ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ.. విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని అన్నారు. పాఠశాల బస్సుల్లో ప్రయాణించే విద్యార్థులు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరేలా డ్రైవర్లు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. డ్రైవింగ్ సమయంలో రహదారి పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ జాగ్రత్తగా వాహనాలను నడపాలని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, ముఖ్యంగా పాఠశాల వాహనాలను నడిపే డ్రైవర్లు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిర్ణీత వేగ పరిమితిని మించకుండా వాహనాలను నడపాలని, విద్యార్థులు ఎక్కే సమయంలో, దిగే సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. డ్రైవింగ్ చేస్తున్న సమయంలో సెల్‌ఫోన్ వినియోగించడం, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. వాహనాల్లో విద్యార్థుల భద్రతకు సంబంధించిన



అన్ని అంశాలను క్రమం తప్పకుండా పరిశీలించాలని, వాహనాల పరిస్థితిని ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలని తెలిపారు. రహదారిపై ఇతర వాహనదారులు, పాదచారులు, విద్యార్థుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో సమయస్ఫూర్తితో వ్యవహరించేలా డ్రైవర్లు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పాఠశాల విద్యార్థుల విద్యతో పాటు వారి భద్రతకు కూడా సమాన ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. పాఠశాల బస్సుల్లో విద్యార్థుల ప్రయాణం సురక్షితంగా ఉండేలా డ్రైవర్లకు ఎప్పటికప్పుడు సూచనలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. డ్రైవర్లు యూనిఫామ్ ధరించడం వల్ల పాఠశాల వాహన సిబ్బందికి ప్రత్యేక గుర్తింపు లభించడంతో పాటు క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన సేవా భావం పెంపొందుతుందని తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులతో మర్యాదగా వ్యవహరిస్తూ పాఠశాల ప్రతిష్ఠకు అనుగుణంగా విధులు నిర్వహించాలని సూచించారు. అలాగే వర్షాలు, రద్దీ ప్రాంతాలు, పాఠశాల సమయాల్లో ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో వాహనాలను మరింత జాగ్రత్తగా నడపాలని సూచించారు. విద్యార్థుల సురక్షిత ప్రయాణం కోసం పాఠశాల యాజమాన్యం, డ్రైవర్లు, తల్లిదండ్రులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని చైర్మన్, ప్రిన్సిపల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సునీత మేనేజర్ శివ, పాఠశాల సిబ్బంది, డ్రైవర్లు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

### - రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

### - మృతులకు నివాళు అర్పించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే



**వేములవాడ, ఆగస్ట్, 24: ప్రజాజ్యోతి.**

చందుర్తి మండలం లింగంపేట గ్రామ పరిధిలో శనివారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం మృతి చెందిన బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు..
రుద్రంగి మండల కేంద్రానికి చెందిన షాదుల్లా కుటుంబం వివాహ వేడుకకు హాజరయ్యేందుకు వెళ్తుండగా రోడ్డు ప్రమాదం జరిగి ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన రక్తసంబంధీకులు నలుగురు మృతి చెందారు. ప్రమాదంలో షాదుల్లాతో పాటు ఆయన భార్య హాసీనా, మరో హాసీనా, పదో తరగతి చదువుతున్న చిన్నారి మృతి చెందడం బాధాకరమని విప్ పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స అందించినప్పటికీ, పరిస్థితి విషమించడంతో ఒక్కొక్కరుగా మృతి చెందారని తెలిపారు. వేములవాడ పట్టణంలోనీ ఏరియా ఆసుపత్రిలో మృతుల కుటుంబ సభ్యులను సోమవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా ఎస్పీ మహేష్ బిగితే పరామర్శించి, ఓదార్చారు. మృతదేహాలకు నివాళి అర్పించి మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబాలకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయం అందజేస్తామని తెలిపారు.. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు ముందు, వెనుక సీట్లలో ఉన్నప్పటికీ సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. వాహనాలను అతివేగంగా నడపకుండా జాగ్రత్తగా ప్రయాణించాలని కోరారు.

**రాష్ట్ర పోలీసు శాఖ ప్రయాణికుల భద్రత**



పై అవగాహన కల్పించడానికి అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహించిందని తెలిపారు... ఇంటి నుంచి బయలుదేరిన ప్రతి ఒక్కరూ తమ కోసం కుటుంబ సభ్యులు ఎదురుచూస్తున్నారనే విషయాన్ని గుర్తుంచుకుని సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలని సూచించారు. రోడ్డు భద్రతా నిబంధనలను ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఒకే ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు రక్తసంబంధీకులు మృతి చెందడం అత్యంత బాధాకరమైనశీదన్నారు., మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవండుతుడు మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు... ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలి. హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించి, వేగ నియంత్రణ పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలి అని విప్ విజ్ఞప్తి చేశారు..
ఎస్పీమాట్లాడుతూ వాహనదారులు వాహనాలు నడిపే సమయంలో తప్పనిసరిగా రోడ్డు భద్రతా, ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు. చందుర్తి మండలం లింగంపేట గ్రామ పరిధిలో శనివారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదానికి గల సంబంధిత అధికారులతో సమీక్షించి, ప్రమాదం జరిగిన తీరు, రహదారి పరిస్థితులు, ఇతర సాంకేతిక అంశాలపై పూర్తి స్థాయిలో విచారణ చేపడతామన్నారు. అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి, వాహనదారులను అప్రమత్తం చేసేందుకు అక్కడ సైన్ బోర్డులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అతివేగం కారణంగా వాహనం అదుపుతప్పి ప్రమాదం జరిగినట్లు తెలిపారు. గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈ సంవత్సరం జిల్లాలో రోడ్డు ప్రమాదాలు 12 శాతం తగ్గాయని, ప్రమాదాలు తగ్గాయని, రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు మద్యం సేవించి వాహనాలు నడపడం, ఓవర్ స్పీడ్స్, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపడం, రాంగ్ రూట్‌లో ప్రయాణించడం, మైనర్ డ్రైవింగ్ అని అన్నారు. ఈ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.

# గీతా కార్మికులకు ఐడి కార్డులు పంపిణీ చేసిన ఎక్సైజ్ సిఐ

**ఇల్లంతకుంట ఆగస్టు 24(ప్రజా జ్యోతి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని 11 మంది గీతా కార్మికులకు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎక్సైజ్ సీఐ ఎం శ్రీనివాస్ సోమవారం రోజు పెన్షన్ దరఖాస్తుల కోసం గీత కార్మికులకు ఐడి కార్డులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా సి ఐ మాట్లాడుతూ అర్హులైన గీతా కార్మికులు పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోవలని గీత కార్మిక సంఘ సభ్యులను కోరారు. 50 సంవత్సరములు నిండిన గీతా కార్మికులు ఐడి కార్డు కలిగి ఉన్నటువంటి వారు పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోవలనీ గీతా కార్మిక సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై బత్తిని ప్రణీత్ గౌడ్, ఇల్లంతకుంట గౌడ సంఘం అధ్యక్షుడు కొయ్యడ రాజయ్య గౌడ్, ఉపాధ్యక్షుడు అంతటి రమేష్ గౌడ్, కోశాధికారి ముంజ భాస్కర్, సారా రమేష్, కొయ్యడ రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.



# ఇల్లంతకుంట స్పోర్ట్స్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా దాసరి శివరాం

**ఇల్లంతకుంట ఆగస్టు 24(ప్రజా జ్యోతి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట స్పోర్ట్స్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా దాసరి శివరాం ని సంగ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు నూతనంగా ఎన్నికైన అధ్యక్షుణ్ణి సోమవారం రోజు ఇల్లంతకుంట గ్రామ సర్పంచ్, ఇల్లంతకుంట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మామిడి రాజు ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా సర్పంచ్ మామిడి రాజు మాట్లాడుతూ. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు, ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు స్పోర్ట్స్ క్లబ్ మరింత చురుగ్గా పనిచేయాలని ఆకాంక్షించారు. దాసరి శివరాం నాయకత్వంలో ఇల్లంతకుంట స్పోర్ట్స్ క్లబ్ మరింత అభివృద్ధి సాధించి, క్రీడాకారులకు మంచి వేదికగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మూగు నాగరాజ్ శర్మ, యువజన సంఘాల అధ్యక్షులు రేగుల కార్తీక్, వార్డు సభ్యులు రాకం సుమన్, యువజన సంఘాల సభ్యులు చిట్టి ప్రదీప్ రెడ్డి, మామిడి రాజేల్లం, జక్కుల రాజు, బైరి శ్రీనివాస్, మామిడి మహేందర్, బాలు టైగర్, గంగం అనిల్, గడ్డం మహేందర్, ఎంద్ర నరేష్, నార్ల సాయిరాం, చింతకుంట శ్రీకాంత్, ఒల్లాల శ్రీనివాస్, కిసరి బాబు, అంతటి ప్రశాంత్, దాసరి రాజు, ఎర్రోజు సంతోష్ కుమార్, జేరిపోతుల దాసు, చేరాల రాహుల్, దాసరి జనార్ధన్, యాస నిఖిల్, పెద్ది హరీష్, యాస సన్నీ, చెలిమెల ప్రశాంత్, తిప్పారపు ఆనంద్, రాగుల సిద్ధు, దుర్మట్ల ప్రశాంత్, కుంటాల సాయి, వెలిచాల నవీన్, వానరాసి అశ్విత్,తదితరులు పాల్గొన్నారు.బి



# శ్రీ భీమేశ్వరాలయంలో భక్తుల రద్దీ: క్షేత్రస్థాయిలో ఈవో, డీఈవోల తనిఖీలు

- భీమేశ్వర స్వామి భక్తులకు అసౌకర్యం కలగొద్దు: అధికారుల కఠిన ఆదేశాలు
- వేములవాడ: కోడె మొక్కుల ప్రాంగణంలో పటిష్ట భద్రత, అక్రమ వసూళ్లపై హెచ్చరిక




**వేములవాడ,ఆగస్ట్,24:ప్రజాజ్యోతి.**

శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారి సన్నిధికి సోమవారం భక్తులు పెద్ద సంఖ్యలో పోటెత్తారు. స్వామివారి దర్శనార్థం తరలివచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం ఈవో ఎల్. రమాదేవి, డీఈవో నవీన్ కుమార్ క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యవేక్షించి ఏర్పాట్లను పరిశీలించారు. ఆలయ ప్రాంగణమంతా కలియదిరిగిన అధికారులు ప్రధానంగా క్యూలైన్లు, డొనేషన్ కౌంటర్లను తనిఖీ చేశారు. క్యూలలో వేచి ఉన్న భక్తులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలు, ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఈవో రమాదేవి మాట్లాడుతూ.. కోడె మొక్కుల ప్రాంగణంలో రద్దీని క్రమబద్ధీకరించేందుకు వెంటనే బారికేడ్లు ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. కోడె కట్టే భక్తులు వెళ్లే ఎగ్జిట్ గేటు గుండా ఇతరులను ఎవరినీ లోపలికి అనుమతించవద్దని విధులు నిర్వర్తిస్తున్న హోంగార్డులు, ఎస్పీఎఫ్ సిబ్బందికి స్పష్టం చేశారు. ఆలయ ప్రాంగణంలో లేదా కొబ్బరికాయలు కొట్టే ప్రదేశంలో భక్తుల వద్ద డబ్బులు డిమాండ్ చేసినా, అక్రమ వసూళ్లకు పాల్పడినా కఠిన



చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఆలయ ఏఈవో జయకుమారి, పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, ఎస్పీఎఫ్ భద్రతా సిబ్బంది మరియు ఇతర ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ వివరాలను ఆలయ పీఆర్ఓ పెరిక శ్రీనివాస్ ఒక ప్రకటనలో వెల్లడించారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

## - అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు

**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 24 ప్రజా జ్యోతి:**

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు సంబంధిత అధికారులను ఆదేశించారు.

సోమవారం అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.

పెద్దపల్లి పట్టణానికి చెందిన ఏ.ఫాతిమా తాము 30 సంవత్సరాలుగా అద్దె ఇంట్లో నివసిస్తున్నామని తమకు డబుల్ బెడ్ రూమ్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడి హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

పాలకుర్తి మండలం ఎలుకలపల్లి గేటు గ్రామానికి చెందిన ధర్మపురి శిరీష తాను ఏఎన్ఎం పూర్తి చేశానని తనకు కాంట్రాక్ట్ లేదా అవుట్సోర్సింగ్ పద్ధతిలో ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారది కి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

ముత్తారం మండలం లక్కారం గ్రామానికి చెందిన బర్ల బాపు సర్వేనెంబర్ 119 సర్వే నెంబరు లోగల రెండు ఎకరాల



25 గుంటల వ్యవసాయ భూమికి పట్టా ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు తీసుకోగా ముత్తారం తహసిల్దార్ కు రాస్తూ విచారణ చేసి రిపోర్ట్ సమర్పించ వలసిందిగా అదనపు కలెక్టర్ సూచించారు.

పెద్దపెల్లి మండలం బందారి కుంట గ్రామానికి చెందిన నేరెళ్ల లత వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ నూతన అర్హత మేరకు నూతన పెన్షన్ మంజూరు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ బి.ప్రకాష్, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాజ్యోతి
మంగళవారం 25 ఆగస్టు 2026



# ఫీజు బకాయి బీజేపీ లడాయి

## - పెద్దపల్లిలో బీజేపీ ఆధ్వర్యంలో రాస్తారోకో

**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 24 ప్రజా జ్యోతి:**

పెండింగ్‌లో ఉన్న రూ.15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు చేపట్టిన 48 గంటల నిరాహార దీక్షకు ప్రభుత్వం అనుమతి నిరాకరించడాన్ని నిరసిస్తూ పెద్దపల్లిలో బీజేపీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి మాట్లాడుతూ తెలంగాణలో విద్యార్థి వ్యతిరేక ప్రభుత్వం కొనసాగుతోందని విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయకుండా ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని ఆరోపించారు. జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై రామచందర్‌రావు చేపట్టిన నిరాహార దీక్షకు అనుమతి నిరాకరించడం ప్రభుత్వ వైఖరికి నిదర్శనమన్నారు. ఇది రేవంత్‌రెడ్డి ప్రభుత్వ పతనానికి నాంది అని వ్యాఖ్యానించారు. విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయాలు చేస్తున్న ప్రభుత్వం త్వరలోనే కుప్పకూలుతుందని అన్నారు. ఇంజినీరింగ్ విద్యార్థులను 'క్రిమినల్ వేస్ట్'గా పేర్కొనడం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దురహంకారానికి పరాకాష్ట అని విమర్శించారు. జీఓ 97 ద్వారా పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చారని ఆరోపించారు. విద్యార్థుల హక్కుల కోసం బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా స్పందించి పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో విద్యార్థుల హక్కుల కోసం బీజేపీ పోరాటాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్‌కుమార్, సౌదరి మహేందర్‌యాదవ్, కాసగోని నిర్మల, బెజ్జంకి దిలీప్‌కుమార్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చిలుక భారతి, శివంగారి సతీష్, భూతగడ్డ రాజకుమార్, రామగిరి అఖిల్, పెంజర్ల రాకేష్‌యాదవ్, వేల్పుల రమేష్, కారెంగుల శ్రీనివాస్, బీజేవైఎం మండల అధ్యక్షులు రెండ్ల వేణు, తీగల అశోక్, కొల్లూరి సంతోష్, గుడ్ల సతీష్, రాజేందర్‌రెడ్డి, ఉమేష్, పెంచాల సంతోష్, దాత రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లిమక్తలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

## - సర్పంచ్ జిన్న అనూష అనిల్ కుమార్

**కోనరావుపేట,ఆగస్టు.24(ప్రజాజ్యోతి)**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులను కొనరావుపేట మండలం పల్లిమక్త గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో సర్పంచ్ జిన్న అనూష అనిల్ కుమార్, కోనరావుపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాయిని ప్రభాకర్ రెడ్డితో కలిసి లబ్ధిదారులకు ఘనంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ జిన్నా అనూష అనిల్ కుమార్,మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందాలనే ఉద్దేశంతో స్మార్ట్ రేషన్ కార్డులను మంజూరు చేశారని తెలిపారు.అలాగే ఎఏంసి డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి, మాట్లాడుతూ కొత్త స్మార్ట్ కార్డుల వల్ల రేషన్ పంపిణీలో పారదర్శకత పెరుగుతుందని, గతంలో రేషన్ కార్డులు లేక ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబాలకు ఇవి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. స్మార్ట్ రేషన్ కార్డు ద్వారా కేవలం రేషన్ బియ్యమే కాకుండా ప్రభుత్వం అందించే అన్ని రకాల సంక్షేమ పథకాలను సులభంగా పొందవచ్చని తెలిపారు. లబ్ధిదారులు తమ కార్డులను జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు.అర్హులైన వారు ఎవరైనా మిగిలిపోతే గ్రామ పంచాయతీని సంప్రదించాలని, వారికి కూడా కార్డులు వచ్చేలా కృషి చేస్తామని పాలకవర్గం తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వాసం పెల్లి శ్రీనివాస్, వార్డు సభ్యులు మొకనపెల్లి బాలరాజు,జాగిరి కిరణ్ గౌడ్, చిద్రవేణి నరేష్,జాగిరి లక్ష్మీ,రేగుల పద్మ, పంచాయతీ కార్యదర్శి రజిత, జిపిఓ, కొలనూరు సింగిల్ విండో మాజీ డైరెక్టర్ చిద్రవేణి ప్రభాకర్, గ్రామ ప్రజలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వల్బాపూర్ కాంగ్రెస్‌లో 'వర్గపోరు' భగ్గుమంటోంది!

## - మాజీ ఎంపీటీసీ దేవేందర్‌పై సర్పంచ్ భర్త కుమార్ ఘాటు ఆరోపణలు..

## - దేవేందర్ ఫిర్యాదుతో వివాదం మరింత ముదిరిన వైనం




**వీణవంక, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి)**

వీణవంక మండలం వల్బాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అంతర్గత విభేదాలు మరోసారి బహిర్గతమయ్యాయి. కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి వ్యతిరేకంగా మాజీ ఎంపీటీసీ జీడి దేవేందర్ పనిచేశారని ఆరోపిస్తూ గ్రామ సర్పంచ్ భర్త అందె శ్రీమతి కుమార్ చేసిన ఘాటు వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. మరోవైపు తనపై వాట్సాప్ గ్రూపుల్లో తప్పుడు, అసత్య ఆరోపణలతో ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ దేవేందర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వివాదం మరింత ముదిరింది.గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు శక్తివంచన లేకుండా పనిచేశారని కుమార్ పేర్కొన్నారు. అయితే మాజీ ఎంపీటీసీ దేవేందర్ పార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా పనిచేశారని, ప్రత్యర్థి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేశారని ఆయన ఆరోపించారు. అంతేకాకుండా పార్టీ నాయకులు, కార్యకర్తలను కించపరిచే విధంగా సోషల్ మీడియా స్టేటస్‌లు, వాట్సాప్ గ్రూపుల్లో పోస్టులు పెట్టారని విమర్శించారు.ఇటీవల హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వొడితల ప్రణవ్ బాబు వల్బాపూర్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరైన సమయంలో దేవేందర్ ఆయనను శాలువాతో సత్కరించడాన్ని కూడా కుమార్ ప్రశ్నించారు. పార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా పనిచేశారని ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి పార్టీ కార్యక్రమాల్లో ముందుండడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తల శ్రమను గుర్తించాలని,పార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా పనిచేసిన వారు ప్రస్తుతం పార్టీ కార్యక్రమాల్లో ముందుకు రావడం బాధాకరమని కుమార్ పేర్కొన్నారు. తాను చేసిన ఆరోపణలపై దేవేందర్ వివరణ ఇవ్వాలని, తాను ఏ రాజకీయ పక్షానికి మద్దతుగా ఉన్నారో ప్రజలకు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.




మాజీ ఎంపీటీసీ దేవేందర్

### దేవేందర్ ఫిర్యాదుతో మరో మలుపు

ఇదిలా ఉండగా, సర్పంచ్ భర్త కుమార్‌పై మాజీ ఎంపీటీసీ జీడి దేవేందర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వివాదం కొత్త మలుపు తిరిగింది. వాట్సాప్ గ్రూపుల్లో తనను అవమానించేలా తప్పుడు, అసత్య ఆరోపణలతో కూడిన సందేశాలను పోస్టు చేస్తున్నారని దేవేందర్ ఆరోపించారు. వ్యక్తిగతంగా తనపై చెడు ప్రచారం చేస్తూ, వాస్తవాలు లేని ఆరోపణలను సోషల్ మీడియా గ్రూపుల్లో ప్రచారం చేయడం ద్వారా తన ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.తనపై చేస్తున్న ఆరోపణలకు సంబంధించిన అంశాలను పరిశీలించి, తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దేవేందర్ పోలీసులను కోరారు.ఇరువర్గాలు పరస్పరం ఆరోపణలు, ఫిర్యాదులు చేసుకోవడంతో వల్బాపూర్ కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు బహిరంగ పోరుగా మారాయి. ఈ వివాదంపై పార్టీ పెద్దలు ఎలా స్పందిస్తారు? ఇరువర్గాల మధ్య నెలకొన్న విభేదాలకు ఎలా తెరపడుతుందన్నది ప్రస్తుతం గ్రామంలో ఆసక్తికర చర్చగా మారింది.

# ప్రభుత్వ జూనియర్ కాలేజీలో వన మహోత్సవం

**ఎల్లారెడ్డిపేట ఆగస్టు 24 (ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో వన మహోత్సవాన్ని నిర్వహించారు. మొక్కలు నాటే పరిరక్షణ బాధ్యతను విద్యార్థి తీసుకొని వన రక్షణ పెంపొందించాలని అడవుల శాతం పెంపొందించవచ్చునని దాని ద్వారా వర్షాలు సమృద్ధిగా పడతాయని ఓజోన్ పొర రక్షించబడతారని కళాశాల ప్రిన్సిపాల్ స పద్మావతి అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ అధికారి వాసర వేణి పరుశరాములు అధ్యాపకులు సత్యనారాయణ ,మాదాసు చంద్రమౌళి, చెరుకు భూమక్క, బట్టు కవిత, నీరెడ్డి విష్ణు ప్రసాద్ ,జ్యోతుల శ్రీనివాస్ ,గజ్జల గంగాధర ,అనుమల రవిచంద్ర, వెల్దండ సౌమ్య ,భూత నేతల సిబ్బంది విమల్ కుమార్, దేవేందర్ ,నిఖిల్ ,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# ఆలయ ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ

**చొప్పదండి, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి):**

చొప్పదండి లోని శివకేశవ ఆలయానికి చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత, వైస్ చైర్పర్సన్ పెరుమాండ్ల మానస సోమవారం భూమి పూజ చేశారు. ఆలయ ఆవరణలో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతుండడంతో ప్రహరీ నిర్మాణం చేపట్టారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ సరిత మాట్లాడుతూ ప్రహరీ గోడ నిర్మాణానికి అవసరమైన నిధుల కోసం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మంత్రి పొన్నం ప్రభాకర్ లను కలిసి విజ్ఞప్తి చేస్తామని చెప్పారు.



# ఎల్లారెడ్డిపేట మండలంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

**ఎల్లారెడ్డిపేట ఆగస్టు 24(ప్రజా జ్యోతి)**


ఎల్లారెడ్డిపేట మండలంలోని వివిధ గ్రామాలలో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన సర్పంచులు రాచర్ల బాకు పల్లె, సింగారం ,ఎల్లారెడ్డిపేట, గొల్లపెల్లి గ్రామాల సర్పంచులు గ్రామపంచాయతీ ఆవరణలో పంపిణీ చేశారు ఈ కార్యక్రమాల్లో గ్రామ సర్పంచ్ బొడ్డు జయశ్రీ భాగ్యరాజ్ దొమ్మాట నరసయ్య కొండ రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# నకిలీ ఆర్ఓఆర్ సర్టిఫికెట్లపై ఉన్నతస్థాయి విచారణకు డిమాండ్

## – కోరపల్లి భూ వివాదంపై కలెక్టర్‌కు బోయిని లావణ్య ఫిర్యాదు

**జమ్మికుంట, ఆగస్టు24 (ప్రజాజ్యోతి):**




కోరపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో నకిలీ ఆర్ఓఆర్/703/2011, 13(బి), 13(సి) సర్టిఫికెట్లు సృష్టించడంతో పాటు రెవెన్యూ రికార్డుల్లో ట్యాంపరింగ్‌కు పాల్పడిన వారిపై ఉన్నతస్థాయి విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ వెంకటేశ్వరపల్లికి చెందిన బోయిని లావణ్య జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.కోరపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 553/ఎలో 4-32 గుంటల భూమిని తాను కొనుగోలు చేశానని, తన పేరుపై మ్యూటేషన్ కోసం ధరణిలో స్లాట్ బుక్ చేసుకున్నప్పటికీ దరఖాస్తు పెండింగ్‌లో ఉందని ఆమె పేర్కొన్నారు. ఇదే భూమిని మరికొందరి భూములతో కలిపి కాజేయాలనే ఉద్దేశంతో గిరబోయిన శ్రీనివాస్, గిరబోయిన కొమురయ్య పేర్లతో నకిలీ ఆర్ఓఆర్ పత్రాలు సృష్టించారని ఆరోపించారు.సమాచార హక్కు చట్టం ద్వారా సేకరించిన వివరాల్లో పలు అనుమానాస్పద అంశాలు వెలుగులోకి వచ్చాయని లావణ్య తెలిపారు. 2011 సెప్టెంబర్ 5న జారీ అయినట్లు ఉన్న పత్రంపై సంతకం చేసిన తహశీల్దార్ కె.భాస్కర్‌రావు ఆ సమయంలో జమ్మికుంట తహశీల్దార్‌గా పనిచేయలేదని, అప్పట్లో జి.శంకరయ్య తహశీల్దార్‌గా విధులు నిర్వహించినట్లు రికార్డుల ద్వారా తెలుస్తోందని పేర్కొన్నారు.కోరపల్లి పహాణీ, 1-బి రికార్డుల్లో మార్పులు, చేర్పులు జరిగినట్లు అనుమానాలున్నందున అసలు రికార్డులను పరిశీలించి బాధ్యులను గుర్తించాలని కలెక్టర్‌ను కోరారు. ఈ అంశంపై గతంలో కూడా ఫిర్యాదులు చేసినప్పటికీ సమగ్ర విచారణ జరగలేదని తెలిపారు.ఈ వ్యవహారంపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించినట్లు లావణ్య పేర్కొన్నారు. హైకోర్టు పరిణామాల నేపథ్యంలో జమ్మికుంట పోలీస్‌స్టేషన్‌లో గిరబోయిన శ్రీనివాస్, గిరబోయిన కొమురయ్య తదితరులపై ఎఫ్ఐఆర్ నెం.299/2026, తేదీ 22-07-2026న కేసు నమోదైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.నకిలీ ఆర్ఓఆర్ పత్రాలను రద్దు చేసి, రెవెన్యూ రికార్డులను సరిచేయడంతో పాటు ట్యాంపరింగ్‌కు పాల్పడిన వారిపై క్రిమినల్, శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని లావణ్య కోరారు. ఫిర్యాదు ప్రతులను కరీంనగర్ పోలీస్ కమిషనర్, హుజురాబాద్ ఆర్డీవో, ఏసీపీ, జమ్మికుంట తహశీల్దార్, టౌన్ పోలీస్ ఇన్‌స్పెక్టర్‌లకు అందజేశారు.

# ఎలబోతారంగ్రామం లో కలకలం.. వృద్ధురాలి మృతిపై వీడిన మిస్టరీ

## - తల్లి మృతిపై మిస్టరీ ఛేదించిన సైదాపూర్ పోలీసులు..

## - ఇద్దరు కుమారులపై కేసు

**సైదాపూర్ ఆగస్టు 24 (ప్రజా జ్యోతి)**

సైదాపూర్ పోలీస్ స్టేషన్ లో ఈరోజు జరిగిన విలేకరుల సమావేశంలో సీఐ శ్రీనివాస్ ఎస్సైస్వాతి మాట్లాడుతూ. సైదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎలబోతారం గ్రామంలో సుమారు 80 ఏళ్ల వయస్సు గల వెంకటమ్మ అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందిన ఘటనపై పోలీసులు చేపట్టిన దర్యాప్తులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి.పోలీసుల దర్యాప్తు ప్రకారం వెంకటమ్మ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. సంఘటనకు ముందు సుమారు పది రోజులుగా పక్షవాతం కారణంగా మంచానికే పరిమితమై, తన రోజువారీ పనులు చేసుకోలేని పరిస్థితిలో ఉంది. దీంతో ఆమె నలుగురు కుమారులు వంతుల వారీగా ఆమెకు భోజనం అందిస్తూ సంరక్షణ చూసుకునేవారు.అయితే ఈ నేపథ్యంలో కుటుంబ సభ్యుల మధ్య జరిగిన చర్చల్లో వెంకటమ్మ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని, ఆమె తమలో ఎవరి ఇంట్లో మృతి చెందినా ఆ ఇంటిని వదిలి వెళ్లాల్సి వస్తుందనే మూఢనమ్మకంతో కొందరు కుటుంబ సభ్యులు ఆలోచించినట్లు దర్యాప్తులో పోలీసులు గుర్తించారు.ఈ క్రమంలో పెద్ద కుమారుడు నూనె సమ్మయ్య, చిన్న కుమారుడు నూనె శ్రీనివాసు కలిసి వెంకటమ్మను హత్య చేయడానికి పథకం రూపొందించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. అనంతరం ఇతర కుటుంబ సభ్యులు ఇంట్లో లేని సమయంలో వృద్ధురాలిని ఇంటి నుంచి తీసుకెళ్లి సమీపంలోని వ్యవసాయ బావిలో పడవేసినట్లు పోలీసులు నిర్ధారించారు.వృద్ధురాలు కనిపించకుండా పోయిన అనంతరం నిందితులు ఆమె కోసం



వెతుకుతున్నట్లుగా కుటుంబ సభ్యులు, గ్రామస్తులను నమ్మించే ప్రయత్నం చేసినట్లు పోలీసులు తెలిపారు. అంతేకాకుండా ఆమె ఎక్కడికో వెళ్లిపోయి ఉంటుందని పోలీసులకు సమాచారం ఇచ్చి, అసలు విషయాన్ని దాచిపెట్టేందుకు ప్రయత్నించినట్లు దర్యాప్తులో తేలింది.అనుమానాస్పద మృతి నేపథ్యంలో సైదాపూర్ పోలీసులు గ్రామంలో పలుమార్లు విచారణ చేపట్టి, కుటుంబ సభ్యులను ప్రశ్నించారు. వారి వాంగ్మూలాలు, సంఘటనకు సంబంధించిన పరిస్థితులు, నిందితుల ప్రవర్తనను క్షుణ్ణంగా పరిశీలించడంతో పాటు ఇతర ఆధారాలను సేకరించారు. ఈ దర్యాప్తులో వృద్ధురాలి మృతికి సంబంధించి హత్య కోణం వెలుగులోకి వచ్చింది.ఈ ఘటనపై దీచీూా సెక్షన్ 194 ప్రకారం ఇన్‌క్వెస్ట్ నిర్వహించి, తదుపరి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో హత్యకు సంబంధించిన ఆధారాలు లభించడంతో దీచీూ సెక్షన్ 103(1), 238 తీ/ష 3(5) కింద నిందితులపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపడుతున్నారు.

# వివాహితను బెదిరించి లైంగికంగా వేధించిన వ్యక్తి అరెస్ట్

**కరీంనగర్ క్రైం, ఆగస్టు 24,(ప్రజాజ్యోతి):**

వివాహితను బెదిరించి లైంగికంగా వేధించిన ఆరోపణలపై ఓ వ్యక్తిని కరీంనగర్ రూరల్ పోలీసులు అరెస్ట్ చేసి సోమవారం కోర్టులో హాజరుపరచి రిమాండ్‌కు తరలించారు.పోలీసుల వివరాల ప్రకారం.. కరీంనగర్ రూరల్ మండలం మమ్మక్కల్ గ్రామంలోని మధురానగర్‌కు చెందిన ఓ వివాహిత తన భర్త, పిల్లలతో కలిసి జీవిస్తోంది. గత ఆరు నెలలుగా సీతారాంపూర్‌కు చెందిన బైక్ మెకానిక్ మెడిదొడ్డి సాయికుమార్‌కు ఆమె కుటుంబంతో పరిచయం ఏర్పడింది.ఈ పరిచయాన్ని ఆసరాగా చేసుకుని సాయికుమార్ తరచూ ఫోన్‌లు, మెసేజ్‌లు చేయడంతో పాటు భర్త ఇంట్లో లేని సమయంలో ఇంటికి వచ్చి ఆమెను బెదిరించినట్లు బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. తనతో మాట్లాడాలని, లేకపోతే చంపుతానని బెదిరించడంతో పాటు బ్లాక్‌మెయిల్ చేసి పలుమార్లు బలవంతంగా లైంగికంగా వేధించినట్లు ఫిర్యాదులో పేర్కొంది.భర్తకు విషయం తెలిస్తే ఇబ్బందులు ఎదురవుతాయని బెదిరించడంతో బాధితురాలు భయాందోళనకు గురైనట్లు తెలిపింది.అయితే భార్య ప్రవర్తనపై అనుమానం వచ్చిన భర్త ఇంట్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయగా, సాయికుమార్ ఆమెను కలిసిన దృశ్యాలు రికార్డయ్యాయని పోలీసులు తెలిపారు. అనంతరం కుటుంబంలో వివాదం తలెత్తినట్లు పేర్కొన్నారు.ఈ క్రమంలో బాధితురాలు కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.సాక్షులను,బాధితురాలి భర్తను విచారించి సీసీ కెమెరా



దృశ్యాలను సేకరించారు.కేసు నమోదు అనంతరం నిందితుడు సాయికుమార్ పరారీలో ఉండగా, గణేశ్‌నగర్‌లోని తన బైక్ మెకానిక్ షాపు వద్ద ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో కరీంనగర్ రూరల్ ఇన్‌స్పెక్టర్ ఎ. నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు అక్కడికి వెళ్లి సాయికుమార్‌ను అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ ఎ. నిరంజన్ రెడ్డి తెలిపారు.దర్యాప్తులో భాగంగా బాధితురాలిని కరీంనగర్‌లోని భరోసా సెంటర్‌కు తరలించి అవసరమైన సహాయం అందించడంతో పాటు వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి పంపించినట్లు సీఐ వెల్లడించారు.

# వైభవోపేతంగా శ్రీ చైతన్య జూనియర్ కళాశాలల ఫ్రెషర్స్ డే

**కరీంనగర్ టౌన్ ఆగస్టు 24 (ప్రజా జ్యోతి)**





కరీంనగర్‌లోని శుభం గార్డెన్స్‌లో సోమవారం శ్రీ చైతన్య విద్యా సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన జూనియర్ కళాశాలల ఫ్రెషర్స్ డే కార్యక్రమం , కన్నుల పండువగా జరిగింది. విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి మాట్లాడుతూ.. 2019 ఏప్రిల్‌లో కేవలం 520 మంది విద్యార్థినీ విద్యార్థులతో ప్రారంభమైన శ్రీ చైతన్య విద్యా సంస్థలు నేడు కరీంనగర్‌లో 2,980 మంది విద్యార్థులతో విస్తరించడానికి సహకరించిన తల్లిదండ్రులు, విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు తమ కెరీర్‌పై స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకుని, యువతగా సమాజంలో ఉన్నతంగా ఎదగాలని సూచించారు. కళాశాల యాజమాన్యం నిర్వహిస్తున్న ప్రతి కార్యక్రమం విద్యార్థుల భవిష్యత్తుకు, వారి తల్లిదండ్రులకు ఉపయోగపడే విధంగా ఉంటుందని పేర్కొన్నారు.అనంతరం ఇంటర్2026లో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిన శ్రీ చైతన్య విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఘనంగా అభినందించారు.సెక్రటరీ ముద్దసాని సాయి చైతన్యరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థి వ్యక్తిగతంగా ఉన్నత స్థాయికి ఎదిగినప్పుడు అతని కుటుంబ అభివృద్ధితో పాటు దేశాభివృద్ధిలోనూ భాగస్వామి కావచ్చని అన్నారు. గత విద్యా సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులను జ్ఞాపికలతో సత్కరించారు.అలాగే 2026లో ఐఐటీ–జేఈఈ మెయిన్స్, మెడికల్ ప్రవేశాల్లో సీట్లు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థుల విజయాల వెనుక ప్రత్యక్షంగా, పరోక్షంగా కృషి చేసిన శ్రీ చైతన్య జూనియర్ కళాశాలల అధ్యాపక బృందానికి సెక్రటరీ కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి, డీన్ జగన్ మోహన్ రెడ్డి, శ్రీ చైతన్య జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, ఏజీఎంలు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థుల ఉత్సాహభరిత ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఫ్రెషర్స్ డే సందడి నెలకొంది.

# ఎల్లారెడ్డిపేట "ప్రజావాణి"ని ఆకస్మిక తనిఖీ చేసి కలెక్టర్

**ఎల్లారెడ్డిపేట ఆగస్టు 24(ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డిపేట మండలం కేంద్రంలో ప్రతి సోమవారం జరిగే "ప్రజావాణి "కార్యక్రమానికి రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్ సందర్శించారు .అక్కడ అర్జీలు స్వీకరించే విధానాన్ని పరిశీలించి పలువురుని వివరాలు అడిగి తెలుసుకున్నారు ,దరఖాస్తులు ఎన్ని వచ్చాయని అధికారులు అడిగి ఆరా తీశారు చేయూత, నూతన పెన్షన్ల కోసం ఎన్ని దరఖాస్తు వచ్చాయని అడిగి తెలుసుకున్నారు పరిశీలించారు  చేయూత, పెన్షన్ల కోసం కావాల్సిన వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలను రెవెన్యూ అధికారులు త్వరగా అందించాలని ఎల్లారెడ్డిపేట రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ప్రతి ఒక్కరూ ప్రజావాణి వినియోగించుకుని సమస్యలను పరిష్కరించుకోవాలని ఎల్లారెడ్డిపేట మండల ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎంపీడీవో సత్తయ్య డిప్యూటీ తాసిల్దార్ వేణు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# దొంగతుర్తిలో అదనపు 25 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

**ధర్మారం,ఆగస్టు 24(ప్రజా జ్యోతి):**

దొంగతుర్తి గ్రామంలోని కోమటివాడలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి అదనంగా 25 కేవీఏ సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు.దీంతో కోమటివాడలో నెలకొన్న లో–వోల్టేజ్ సమస్య పరిష్కారమైందని సర్పంచ్ కొడారి మంగ తెలిపారు.విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజల సమస్యను గుర్తించి అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఏడీఈ వెంకట రమణయ్య, ఏఈ కొలిపాక మహిపాల్ రెడ్డి, లైన్ ఇన్‌స్పెక్టర్ అహ్మద్ షరీఫ్, ఏఎల్ఎం శ్రీనివాస్,వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన బిజెపి నాయకులు

**గంభీరావుపేట ఆగస్టు 24 (ప్రజా జ్యోతి)**

గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త కార్తీక్ గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి, ధైర్యాన్ని తెలిపి వారికి అండగా నిలుస్తూ 5,000 ఆర్థిక సహాయం అందించిన గంభీరావుపేట బీజేపీ మండల శాఖ నాయకులు. కార్తీక్ గౌడ్ కుటుంబ సభ్యులను బిజెపి నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. మండల అధ్యక్షులు కోడె రమేశ్ మాట్లాడుతూ, కార్యకర్తలే పార్టీకి బలం కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలవడమే బీజేపీ కుటుంబ విలువలకు నిదర్శనం కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడూ బీజేపీ అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ధార్మిక సెల్ జిల్లా కన్వీనర్ డాక్టర్ సత్యనారాయణ నాయకులు దేవేందర్ గౌడ్ సర్వోత్తమ్ దుర్గేష్ యాదవ్ శ్రీనివాస్ శ్రీనివాస్ గౌడ్ మెండే ఎల్లం శ్రీనివాస్ దేవేందర్ ఎల్లయ్య మహేష్ దేవేందర్ యాదవ్ నవీన్ శ్రీనివాస్ నాయకులు పాల్గొన్నారు.



# మహిళా సంఘం భవనం కోసం ప్రజావాణిలో ఫిర్యాదు

**రామడుగు, ఆగస్టు 24 (ప్రజా జ్యోతి)**

రామడుగు మండలంలోని కుక్కర్ కుంట గ్రామంలో మహిళా సంఘం భవనం నిర్మించే స్థలం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి కబ్జా చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ వేముండ్ల కుమార్ మాట్లాడుతూ గతంలోనే తాసిల్దార్ సర్వే చేయించి ఆ భూమి గ్రామ కంట స్థలంగా నిర్ణయించి భవన నిర్మాణం చేసేందుకు అనుమతి పత్రం కూడా ఇచ్చారని అన్నారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా మహిళల కోసం నిర్మించే సంఘ భవనాన్ని అడ్డుకుంటున్న వ్యక్తిపై చర్యలు తీసుకొని భవన నిర్మించే విధంగా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గొల్లె రాజు, జాడి రమేష్, గజ్జల కరుణ, బత్తిని స్రవంతి, దయ్యాల రాజు, జెర్రీపోతుల మల్లయ్య, వర్కోలు మల్లేష్, మేడారం వసంత, దామెర నగ్మా, తదితరులు పాల్గొన్నారు.



# 27న అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ సభలు,వార్డు సభలు నిర్వహించాలి

**-రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి**

**- ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలి**

**- .జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి**



**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు-24 ప్రజా జ్యోతి:**

ఆగస్టు 27న రాష్ట్రంలోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ సభలు,వార్డు సభలు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంపై తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. లిసమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అరుణశ్రీ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఆగస్టు 27న అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ సభలు,వార్డు సభలు నిర్వహించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో సంబంధిత గ్రామ పంచాయతీ భవనంలో, పట్టణ ప్రాంతాల్లో సంబంధిత పోలింగ్ కేంద్రంలో సభలు నిర్వహించాలని తెలిపారు. సంబంధిత బీఎల్ఓలు, చునావ్ పాఠశాల సభ్యులు సభల్లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.గ్రామ సభలు,వార్డు సభల నిర్వహణపై బీఎల్ఓల ద్వారా ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. సభల వద్ద లిఫారం-6, ఫారం-7, ఫారం-8 తదితర అవసరమైన ఫారాలను సిద్ధంగా ఉంచాలనిలితెలిపారు.గ్రామ సభ,వార్డు సభలో బీఎల్ఓలు డ్రాఫ్ట్ ఓటరు జాబితాలోని ఓటర్ల పేర్లను చదివి వినిపించాలని, జాబితాలో పేరు లేని అర్హత కలిగిన భారతీయ పౌరులను గుర్తించాలని సూచించారు. 01.10.2026 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకునే వారు ఫారం-6తో పాటు డిక్లరేషన్ ఫారం, అవసరమైన ఆధారాలను సమర్పించి ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు.డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో పేరు లేదా ఇతర వివరాల్లో తప్పులు, వ్యత్యాసాలు ఉన్నట్లయితే ఫారం-8 ద్వారా సవరణలకు దరఖాస్తు చేసుకునేలా ప్రజలకు వివరించాలని అన్నారు. అర్హత లేకపోయినా జాబితాలో పేరు నమోదైన వారిని గుర్తించి, అదే నియోజకవర్గానికి చెందిన ఓటరు ఫారం-7 ద్వారా అభ్యంతరం సమర్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.మ్యాపింగ్ కాని, అనామలీస్ గుర్తించిన ఓటర్లందరికీ నోటీసులు జారీ చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశించారు. ప్రతి నోటీసులో విచారణ తేదీ, విచారణ జరిగే ప్రదేశం, సమయాన్ని స్పష్టంగా పేర్కొనాలని తెలిపారు. నోటీసు జారీ చేసిన తేదీకి, విచారణ తేదీకి మధ్య లికనీసం 7 రోజుల వ్యవధిలిఉండేలా చూడాలని సూచించారు.నోటీసులు అందజేసిన వివరాలను బీఎల్ఓ యాప్‌లో ఫొటోతో సహా నమోదు చేయాలని తెలిపారు. విచారణకు సంబంధించిన వివరాలతో పాటు ఓటర్లు సమర్పించిన ఆధారాలను కూడా యాప్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు.గ్రామ సభలు,వార్డు సభల నిర్వహణకు సంబంధించిన వివరాలను సక్రమంగా డాక్యుమెంటేషన్ చేసి, సభల ఫొటోలను బీఎల్ఓ రిజిస్టర్‌లో భద్రపరచాలని సూచించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఇంకా సుమారు 10 వేల నోటీసులు జనరేట్ చేయాల్సి ఉందని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న నోటీసుల జనరేషన్ ప్రక్రియను వేగవంతం చేసి పూర్తి చేస్తున్నామని పేర్కొన్నారు.ఆగస్టు 27న నిర్వహించనున్న గ్రామ సభలు, వార్డు సభలను ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన ప్రణాళిక రూపొందించినట్లు కలెక్టర్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో సంబంధిత గ్రామ పంచాయతీ భవనాల్లో, పట్టణ ప్రాంతాల్లో సంబంధిత పోలింగ్ కేంద్రాల్లో సభలు నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు.ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, డ్రాఫ్ట్ ఓటరు జాబితాకు సంబంధించిన అంశాలపై చర్చించేందుకు మండల స్థాయిలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎస్ఐఆర్ ప్రక్రియ, డ్రాఫ్ట్ ఓటరు జాబితా, క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ తదితర అంశాలపై వివరించినట్లు పేర్కొన్నారు.అర్హత కలిగిన ప్రతి ఓటరు ఓటు హక్కును పరిరక్షించే విధంగా ఎస్ఐఆర్ ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పారదర్శకంగా, పకడ్బందీగా పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవో గంగయ్య,ఈ సెక్షన్ సూపరింటెంట్ విజయ్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట కు బస్సు ప్రజావాణిలో దరఖాస్తు

**ఎల్లారెడ్డిపేట ఆగస్టు 24( ప్రజాజ్యోతి)**

సోమవారం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు సిరిసిల్ల ఆర్టిసి డిపో నుండి ఎల్లారెడ్డిపేట మీదుగా సిద్దిపేటకు ప్రతిరోజు మూడు ట్రిప్పుల బస్సు సౌకర్యాన్ని నడిపించాలని కోరుతూ ప్రజావాణిలో అధికారులకు ఎల్లారెడ్డిపేట మాజీ ఎంపీటీసీ ఒగ్గు బాలరాజు యాదవ్ ప్రజావాణిలో వినతి పత్రాన్ని అధికారులకు అందజేశారు. ఎల్లారెడ్డిపేట మీదుగా నారాయణపూర్, సింగారం, బండలింగంపల్లి రోజు మూడు ట్రిప్పులు ద్వారా సౌకర్యాలకు గ్రామాలకు అందుతాయని అన్నారు .ప్రజలకు చాలా ఉపయోగంగా ఉంటుందని వినతి పత్రం అందజేశారు .



# ధాన్యంపక్కదారిపట్టించినవారిపై కేసునమోదు

## - శ్రీనివాసులు,డి.ఎస్.పి,వేములవాడ



**వేములవాడ,ఆగస్ట్,24:ప్రజాజ్యోతి.**

తెలంగాణ స్టేట్ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీ.జీ. ఎస్.సి.ఎస్.సి.ఎల్ ), రాజన్న సిరిసిల్ల జిల్లా వారు ప్రభుత్వం తరఫున కస్టమ్ మిల్లింగ్ కోసం ప్రభుత్వశీ వారు ఖరీఫ్ 2021-22, రబీ 2021-22, ఖరీఫ్ 2022-23, ఖరీఫ్ 2023-24 అండ్ ఖరీఫ్ 2024-25 సీజన్లకు సంబంధించి సేకరించిన 8,447.138 ఏం.టి. ఎస్.వద్దు వేములవాడ మండల పరిదిలో గల కోనాయిపల్లి గ్రామంలో లోని మెసేర్స్ అంజనేయ ట్రేడర్స్, సి/ఓ . కన్యకా పరమేశ్వరి రైస్ మిల్, కోడ్: 176267,హౌస్.నం . 4-96, కొనాయిపల్లి(వి ), అను రైస్ మిల్లుకు కస్టమ్ మిల్లింగ్ ఒప్పందం పై అప్పగించబడింది. పైన పేర్కొన్న రైస్ మిల్లుకు సంబంధించిన పార్ట్‌నర్లు మరియు ఏజెంట్లుగా 1. శ్రీ చేపూరి అంజయ్య, గా/శీ. రాజేశం, ఆర్ /ఓ . అనంత నగర్, సిరిసిల్ల (కొనరావుపేట మండలంలోని వట్టిమల్ల(వి ), 2. ఆచం సంతోష్, తండ్రి.రాజు, బి.వై. నగర్, సిరిసిల్ల, 3. దొంతుల గణేష్, తండ్రి. మల్లేశం, ఆ ర్ /ఓ . సాయి నగర్, వేములవాడ, 4. చేపూరి మధుకర్,తండ్రి. ప్రసాద్, ఆర్ /ఓ . సాయి నగర్, వేములవాడ,5.లోపెల్లి.వెంకటేశ్వర్ రావు,తండ్రి .రాంగోపాల్ రావు, ఆర్ /ఓ, హౌస్ నంబర్ 2-8-52/1, సంజీవయ్య నగర్, సిరిసిల్ల, అనువారు ఉన్నారు. ప్రభుత్వం ( పౌర సరఫరా శాఖ) వారు రైతుల దగ్గర మద్దతు ధర పై సేకరించిన వరి ధాన్యాన్ని పైన పేర్కొన్న వారికి ఇవ్వగా, వారు సీఎంఆర్ చేసి కస్టమ్ మిల్లింగ్ ఒప్పంద ప్రకారం మిల్లింగ్ చేసి ఏఫ్.సి. ఐ /ఏస్.డబ్ల్యూ.సి /సి డబ్ల్యూ.సి కి ఇవ్వాల్సి ఉండగా, కానీ పైన పేర్కున్న వారు, పౌర సరఫరా శాఖ వారు ఇచ్చిన 8447.138 ఏం టి ఎస్ వరి ధాన్యాన్ని మిల్లింగ్ చేసి, 5659.582ఏం టి ఎస్ సీ.ఏం.ఆర్,రైస్ ఇవ్వాల్సి వుండగా, కానీ పైన పేర్కొన్న నిందితులు 3167.605 ఏం.టి.వం సీఎంఆ ర్ రైస్ మాత్రమే ఇచ్చి, 2491.977 ఏం టి ఎస్ సీఎంఆ ర్ డిఫాల్ట్ కాగా, 25% పెనాల్టి తో 3114 .972 సీఎంఆర్ ఇవ్వాల్సి వుండగా, కాని వారు పెనాల్టి వేసిన తరువాత 879.131 ఏం.టీ.ఏస్ సీఎంఆర్ మాత్రమే డెలివరీ చేసినారు . 2235.841ఏం టి ఎస్ పెనాల్టి తో సహా పౌర సరఫరా శాఖ కు 447.138అప్పగించాల్సి వుంది, కాని ఇట్టి ధాన్యాన్ని పైన పేర్కొన్న నిందితులు పక్క దారి కి మళ్లించి, ప్రభుత్వాన్ని మోసం చేసి, సుమారు రూ. 7,55,71,688/- విలువైన ప్రభుత్వ ధాన్యాన్ని దుర్వినియోగం చేసి, ప్రభుత్వ ఖజానాకు నష్టం కలగజేసినారు.జి.గోపాల్ డిస్ట్రిక్ట్ మేనేజర్, టి. ఎస్..జి. ఏస్.సి. ఏస్. సీ. ఏల్ రాజన్న సిరిసిల్ల పిర్యాదు మేరకు వేములవాడ టౌన్ పీ.ఏస్ నందు కేసు నమోదు కాగా, ఏ .శ్రీనివాసులు,ఏస్. డీ.పీ.ఓ, వేములవాడ దర్యాప్తు ప్రారంభించి , నేరం రుజువు కాగా, ఇట్టి కేసు లో ని నిందితులు అయిన ఏ.1. చేపూరి అంజయ్య, తండ్రి రాజేశం, ఆర్ /ఓ . అనంత నగర్, సిరిసిల్లఏ 5. లోపెల్లి వెంకటేశ్వర్,రావు,తండ్రి,రాంగోపాల్ రావు,ఆర్ /ఓ.హౌస్ . 2-8-52/1, సంజీవయ్య నగర్, సిరిసిల్ల, అనువారిని అరెస్ట్ చేసి, ఈ రోజు రిమాండ్ నిమిత్తం కోర్ట్ కు పంపనైనది. మిగిలిన ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారు అని తెలి యజేసారు.

# గ్రామపంచాయతీ కార్మికుల దీక్ష ప్రారంభం

## సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముకుంద రెడ్డి

**తిమ్మాపూర్,ఆగస్టు 24 (ప్రజాజ్యోతి) :-**




కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ వద్ద దీక్షను ఉద్దేశించి ముకుంద రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర పిలుపులో భాగంగా గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు పెంచాలని మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు కార్మికుల ఖాతాలోచెల్లించాలని పంచాయతీ కార్మికులకు గత ఎనిమిది సంవత్సరాలుగా జీతాలు పెరగలేదని కార్మికులు అందరికీ పిఎఫ్ ఈఎస్ఐ సదుపాయం కల్పించాలని కార్మికుడు విధినిర్వాహణలో ప్రమాదంతో చనిపోతే 20 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం ప్రభుత్వం అందించాలని, కార్మికులందరికీ రెండవ పిఆర్సి పరిధిలోకి తీసుకురావాలని కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని సర్పంచులు ప్రజాప్రతినిధులు, అధికారుల వేధింపులు అరికట్టాలని, కార్మికుల వేతనాలు పెంచడం లేదని వెంటనే ప్రభుత్వం కార్మికులకు జీతాలు పెంచాలని లేదంటే రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలను ఉధృతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఉప్పునుటి శ్రీనివాస్ ఉపాధ్యక్షులు ఎడ్ల రమేష్,గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల శంకర్,కమిటీ సభ్యులు కాష్పాక, శంకర్,ఎలకపల్లి సారయ్య దాసరపు వెంకటేష్, రామానుజన్,మేకల కమలాకర్,ప్రేమ్ కుమార్,వడ్లూరి లక్ష్మీనారాయణ, బుడిగే అంజన్న లచ్చక్కలత, స్వరూప మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మారంలో ప్రజావాణికి 11 దరఖాస్తులు

**ధర్మారం,ఆగస్టు 24 (ప్రజా జ్యోతి):**

ధర్మారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ సమస్యలపై ప్రజల నుంచి మొత్తం 11 దరఖాస్తులు స్వీకరించినట్లు ఎంపీడీవో వేముల సుమలత తెలిపారు.స్వీకరించిన దరఖాస్తుల్లో రెవెన్యూ శాఖకు సంబంధించి 5, హౌసింగ్‌కు 3, ఇరిగేషన్‌కు 1, పంచాయతీరాజ్ శాఖకు 2 దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ఉదయ్ కుమార్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# వేములవాడ లో ప్రజావాణి

**వేములవాడ,ఆగస్ట్,24:ప్రజాజ్యోతి.**

రాష్ట్రప్రభుత్వఆదేశాలకుఅనుగుణంగావేములవాడపట్టణంలోఎం.పీ.డీ.ఓకార్యాలయములోసోమవారంఉదయం10.గంటలనుంచిమధ్యాహ్నం01గంటవరకుప్రజావాణిలోఎం.పీ.డీ.ఓ,ఏం.ఆర్.ఓ,ప్రజావాణినిర్వహించిప్రజలనుంచిదరఖాస్తులుస్వీకరించారు.. వేములవాడ అర్బన్ మండలం 05, వేములవాడ రూరల్, మండలం 12, దరఖాస్తు వచ్చినావి. ఆన్లైన్, చేసి దరఖాస్తు దారులకు రసీదులు అంద జేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం రోజున ఎం.పీ.డీ.ఓ,కార్యాలయాల్లోప్రజావాణికొనసాగుతుందని,స్థానికప్రజలుతమఅర్జీలు అందించాలని ఏం.ఆర్. ఓసూచించారు. వెంటనే అప్లికేషన్లు, ఆన్లైన్,చేస్తారనిపేర్కొన్నారు.



# కాల్వ శ్రీరాంపూర్ మండల పరిషత్ లో ప్రజావాణి

## - ఎంపీడీవో. సురేందర్ కుమార్.

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సురేందర్ కుమార్ ఆధ్వర్యంలో. సోమవారం రోజున ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు సమస్యలపై పలు గ్రామాల ప్రజలు ఆరు దరఖాస్తులు ఇచ్చినట్టు ఎంపీడీవో వివరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ డాక్టర్ రాముడు. వివిధ శాఖలకు చెందిన 19 మంది అధికారులు పాల్గొన్నారు.



# ఎల్‌సీ మోసం.. ఇంటి యజమాని అరెస్ట్

**వీణవంక, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి)**

ఇంటి పెయింటింగ్ పనుల కోసం విద్యుత్ లైన్ క్లియరెన్స్ (ఎల్‌సీ) తీసుకున్నానంటూ పెయింటర్లను నమ్మించి, వాస్తవానికి ఎల్‌సీ తీసుకోకపోవడంతో జరిగిన విద్యుత్ ప్రమాదంలో ఓ వ్యక్తి రెండు కాళ్లు, ఒక చెయ్యి కోల్పోయిన ఘటనలో ఇంటి యజమానిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.వీణవంక మండలం ఘన్ముక్ల గ్రామానికి చెందిన మర్రి సంతోష్ తన వివాహం సందర్భంగా ఇంటికి పెయింటింగ్ వేయించేందుకు మామిడాలపల్లికి చెందిన కల్వల రాజ్‌కుమార్, ఎల్బాకకు చెందిన ఉట్ల దేవయ్య, చెల్లూరుకు చెందిన కొయ్యడ శంకర్‌లను మే 10న పనికి పిలిపించాడు. ఇంటి పైభాగం నుంచి విద్యుత్ తీగలు వెళుతుండటాన్ని గమనించిన పెయింటర్లు ముందుగా విద్యుత్ శాఖ నుంచి ఎల్‌సీ తీసుకోవాలని సంతోష్‌కు సూచించారు.అయితే ఎల్‌సీ తీసుకోకుండానే తీసుకున్నానని సంతోష్ చెప్పడంతో పెయింటర్లు పనులు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. ఈ క్రమంలో ఇంటి బయట పెయింటింగ్ చేస్తుండగా కల్వల రాజ్‌కుమార్ విద్యుత్ తీగలకు తగిలి తీవ్ర విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. వెంటనే కరీంనగర్ ఆసుపత్రికి తరలించగా, మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు.ప్రమాదంలో రాజ్‌కుమార్ రెండు కాళ్లు, ఒక చెయ్యి తీవ్రంగా కాలిపోవడంతో వైద్యులు వాటిని తొలగించాల్సి వచ్చింది. ఘటనపై బాధితుడి భార్య తిరుమల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. విద్యుత్ శాఖ అధికారులు కూడా ఘటన సమయంలో ఎల్‌సీ తీసుకోలేదని పోలీసులకు నివేదిక అందజేశారు.దీంతో కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు మర్రి సంతోష్‌ను సోమవారం అరెస్ట్ చేసి మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చారు. న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించడంతో సంతోష్‌ను జైలుకు తరలించారు.





## ఉపాధ్యాయురాలి భర్త మృతికి సంతాపం..

### - టీపీఎల్‌టీఏ సంఘం 5 వేల ఆర్థిక సాయం

**జమ్మికుంట, ఆగస్టు24 (ప్రజాజ్యోతి):**

విద్యోదయ పాఠశాల ఉపాధ్యాయురాలు దాసరి సుజాత భర్త ఇటీవల మృతి చెందడంతో టీపీఎల్‌టీఏ ప్రతినిధులు ఆమెను పరామర్శించారు. యూనియన్ అధ్యక్షుడు రహమాన్ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులను పరామర్శించి, యూనియన్ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. అనంతరం రూ.5 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ రాజశేఖర్, సదయ్య, విద్యోదయ స్కూల్ ప్రిన్సిపాల్ ధనుంజయ్, మీడియా కన్వీనర్ మహమ్మద్ అంకూస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ మోడల్ కాలనీ స్థలాల అక్రమ క్రయవిక్రయాలను అడ్డుకోవాలి

**ధర్మారం,ఆగస్టు 24 (ప్రజా జ్యోతి):**

ధర్మారం గ్రామంలోని 1వ వార్డు జక్కన్నపల్లి వద్ద 2008లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల కోసం ఏర్పాటు చేసిన ఇందిరమ్మ మోడల్ కాలనీలోని ఇళ్ల స్థలాల క్రయవిక్రయాలను అడ్డుకోవాలని కోరుతూ ధర్మారం వార్డు సభ్యులు సోమవారం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఇందిరమ్మ మోడల్ కాలనీలో నిరుపేదల కోసం మొత్తం 42 ఇళ్లను కేటాయించినట్లు వార్డు సభ్యులు తెలిపారు. అయితే ప్రస్తుతం కొంతమంది లబ్ధిదారులు తక్కువ ధరకు స్థలాలను కొనుగోలు చేసి, ఎక్కువ ధరకు ఇతరులకు విక్రయిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు.ప్రభుత్వం నిరుపేదల కోసం కేటాయించిన ఇళ్ల స్థలాలను ఇతరులకు విక్రయించడం సరికాదని, అర్హులైన అసలైన నిరుపేద లబ్ధిదారులను గుర్తించి వారికే తిరిగి కేటాయించాలని కోరారు. కాలనీలో ప్రస్తుతం జరుగుతున్న పనులను తక్షణమే నిలిపివేసి, స్థలాలపై సమగ్ర విచారణ చేపట్టాలని తహశీల్దార్‌ను కోరారు.ఈ మేరకు ధర్మారం వార్డు సభ్యులు తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.



## ఆచార్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

### - శ్రావణమాసం సందర్భంగా స్ఫూర్తి మానసిక వికలాంగుల పాఠశాలలో సేవా కార్యక్రమం

**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 24 ప్రజా జ్యోతి;**

శ్రావణమాస ప్రత్యేకతను పురస్కరించుకుని పెద్దపల్లి పట్టణంలోని స్ఫూర్తి మానసిక వికలాంగుల పాఠశాలలో ఆచార్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ఫౌండేషన్ సభ్యులు భోజనం అందించారు.ఈ సందర్భంగా ఆచార్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా. జవ్వాజి రాజేష్ మాట్లాడుతూ సమాజంలోని నిరుపేదలు, ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అన్నారు. పండుగలు, పర్వదినాలను కేవలం వ్యక్తిగతంగా జరుపుకోవడం కాకుండా సేవా కార్యక్రమాలు చేపట్టడం ద్వారా మానవతా విలువలను చాటవచ్చని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఫౌండేషన్ కోశాధికారి కొమరిశెట్టి రమేష్, అలీముద్దీన్, బజ్జూరి సురేష్, కుమారస్వామి, నర్సింగ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## మిలాద్ ఉన్ నబి పండుగను శాంతియుతంగా నిర్వహించాలి

### - పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం

**కరీంనగర్ క్రైం, ఆగస్టు 24,(ప్రజాజ్యోతి):**

మిలాద్ ఉన్ నబి పండుగను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మిలాద్ ఉన్ నబి కమిటీ సభ్యులకు సూచించారు.సోమవారం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో నగరంలోని మర్కజీ మిలాద్ కమిటీ,సున్నీ మర్కజీ మిలాద్ కమిటీ, మదరసా అన్వార్ ఉల్ ఉలూమ్ కమిటీల పెద్దలతో సీపీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పండుగ సందర్భంగా చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లపై చర్చించారు.మిలాద్ ఉన్ నబి పండుగ సందర్భంగా అవసరమైన అన్ని భద్రతా చర్యలు చేపడతామని సీపీ గౌస్ ఆలం తెలిపారు. పండుగ చివరి రోజు నిర్వహించే జులూస్‌ను శాంతియుతంగా నిర్వహించాలని శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా సాధారణ షరతులతో కూడిన అనుమతి ఇస్తున్నామని పేర్కొన్నారు.పండుగను సోదరభావంతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని కమిటీ సభ్యులను ఆయన కోరారు. పోలీసులకు కమిటీ సభ్యులు సహకరించాలని సూచించారు.ఈ సమావేశంలో ఇన్స్పెక్టర్లు రాంచందర్ రావు,సృజన్ రెడ్డి, తిరుమల్ గౌడ్‌తో పాటు మిలాద్ ఉన్ నబి కమిటీల సభ్యులు పాల్గొన్నారు.



# భూ వివాదం కేసులో ఐదుగురికి ఐదేళ్ల జైలు

## - ఒక్కొక్కరికి రెండు వేల జరిమానా


**ఇల్లందకుంట, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి):**
ఇల్లందకుంట మండలం గడ్డివానిపల్లిలో 2019లో జరిగిన భూ వివాదం కేసులో హుజూరాబాద్ కోర్టు సోమవారం తీర్పు వెలువరించింది. గడ్డివానిపల్లికి చెందిన ఎలవేని రఘుపతి 35 ఏళ్ల క్రితం కొనుగోలు చేసిన 18 గుంటల భూమిని తమ తండ్రి తమకు తెలియకుండా విక్రయించారంటూ రఘుపతిపై దాడి చేసిన అదే గ్రామానికి చెందిన గడ్డి మహేష్ (ఉపసర్పంచ్), గడ్డి కొమురయ్య, గడ్డి రాజు, గడ్డి తిరుపతితో పాటు సిరిసేడు గ్రామానికి చెందిన బీనవేని ఎర్రయ్య చేసిన భౌతిక దాడిలో తీవ్రంగా గాయపడిన రఘుపతిని కుటుంబ సభ్యులు జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి, అనంతరం ఎంజీఎంకు తరలించారు.రఘుపతి కూతురు ఫిర్యాదుతో ఇల్లందకుంట పోలీసులు కేసు నమోదు చేశారు. ఆరేళ్ల విచారణ అనంతరం కోర్టు ఐదుగురికి ఐదేళ్ల జైలు శిక్ష, ఒక్కొక్కరికి రూ.2 వేల చొప్పున జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు. కేసులో కోర్టు వాయిదాలకు ఇరువర్గాలను హాజరుపరచడంలో విధులు నిర్వహించిన కోర్టు కానిస్టేబుల్ జన్నె రాజేష్‌ను హుజూరాబాద్ ఏసీపీ మాధవి, జమ్మికుంట రూరల్ సీఐ వెంకట్‌గౌడ్, ఇల్లందకుంట ఎస్సై క్రాంతికుమార్ అభినందించారు.



# బతికే ఉన్నా.. రికార్డుల్లో మృతురాలేనా?

### - భర్తను కోల్పోయిన వికలాంగురాలికి పింఛన్ కట్!
### - ఆరేళ్లుగా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా.. అధికారుల కనికరం కరువు
### - జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోవాలని బాధితురాలి వేడుకోలు

**కొనరావుపేట, ఆగస్టు.24(ప్రజాజ్యోతి)**
భర్తను కోల్పోయిన ఓ వికలాంగురాలికి ప్రభుత్వ పింఛన్ సైతం దూరమైంది. తాను బతికే ఉన్నా.. రికార్డుల్లో మృతురాలిగా చూపించి పింఛన్ నిలిపివేశారని ధర్మారం గ్రామానికి చెందిన దడిగె పుష్పలత ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భర్త రాజేశం 2019లో మృతి చెందారు. ఆ తర్వాత తనకు వస్తున్న పింఛన్‌ను కూడా నిలిపివేశారని, తాను జీవించి ఉన్నప్పటికీ మృతురాలిగా ఎలా నమోదు చేశారో అధికారులు సమాధానం చెప్పాలని ఆమె ప్రశ్నిస్తున్నారు.






**-ఆరేళ్లుగా ఇదే తిప్పలు..**

పింఛన్ పునరుద్ధరణ కోసం గత ఆరేళ్లుగా అధికారుల కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా సమస్య పరిష్కారం కాలేదని పుష్పలత వాపోతున్నారు. పలుమార్లు అర్జీలు సమర్పించి, అధికారులను కలిసి తన సమస్యను వివరించినా హామీలు తప్ప న్యాయం జరగలేదని తెలిపారు. వికలాంగురాలైన తనకు పింఛనే ప్రధాన జీవనాధారమని, అది కూడా నిలిచిపోవడంతో నిత్యావసరాలు తీర్చుకోవడానికే ఇబ్బందులు పడుతున్నానని కన్నీటి పర్యంతమవుతున్నారు.

**-రికార్డుల్లో తప్పిదమా.. అధికారుల నిర్లక్ష్యమా?**

జీవించి ఉన్న వ్యక్తిని మృతురాలిగా నమోదు చేసి పింఛన్ నిలిపివేయడం పట్ల గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి పొరపాటు ఎలా జరిగిందో అధికారులు తేల్చాలని, బాధితురాలు ఇన్ని సంవత్సరాలుగా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా సమస్య పరిష్కారం కాకపోవడంపై సమాధానం చెప్పాలని కోరుతున్నారు.

**-కలెక్టర్ జోక్యం చేసుకోవాలి.**

ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి రికార్డుల్లో జరిగిన తప్పిదాన్ని వెంటనే సరిచేసి పుష్పలత పింఛన్‌ను పునరుద్ధరించాలని గ్రామస్థులు కోరుతున్నారు. పింఛన్ నిలిచిపోయిన కాలానికి సంబంధించిన బకాయిలను చెల్లించడంతో పాటు, జీవించి ఉన్న వ్యక్తిని మృతురాలిగా నమోదు చేసిన వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.




# తొమ్మిది మంది పేకాట రాయుళ్ల అరెస్టు

## - ఎస్సై, సీఐ లవెల్లడి.

**కాల్వ శ్రీరాంపూర్ ఆగస్టు 24 (ప్రజా జ్యోతి)**
కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని .ఎస్సీ కాలనీలో పేకాట ఆడుతున్న వారిపై. ఎస్ఐ సుధాకర్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందితో. సోమవారం రోజున దాడి చేసి పట్టుకున్నట్లు ఎస్సై సుధాకర్ తెలిపారు. వారి వద్ద మూడువేల 310 నగదును ఐదు సెల్ ఫోన్లు. రెండు బైకులను స్వాధీనం చేసు కొని. కేసు నమోదు చేసినట్టు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సంపత్. కానిస్టేబుల్ సుమన్. పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# కనపర్తి శివారులో పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**వీణవంక, ఆగస్టు 24, ప్రజాజ్యోతి**
వీణవంక మండలం కనపర్తి గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న నమ్మదగిన సమాచారంతో ఎస్ఐ ఆవుల తిరుపతి ఆధ్వర్యంలో పోలీసులు సోమవారం సాయంత్రం ఆకస్మిక దాడి నిర్వహించారు. సుమారు 5 గంటల సమయంలో పోలీసు సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై దాడి చేయగా, అక్కడ పేకాట ఆడుతున్న 10 మందిని గుర్తించారు.పోలీసులను గమనించిన ఎనిమిది మంది అక్కడి నుంచి పరారవగా, ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.7,500 నగదు, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. అలాగే సంఘటనా స్థలంలో ఉన్న ఏడు వాహనాలను సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.పరారైన వారిని పట్టుకునేందుకు చర్యలు చేపట్టినట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.





# పిల్లలు ఆకలితో పాఠశాలకు వెళ్లే పరిస్థితి ఉండకూడదు

- పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం
- పిల్లల ఆరోగ్యం, శారీరక ఎదుగుదలతో పాటు చదువుపై ఏకాగ్రత పెంచేందుకు అల్పాహార పథకం
- మంథనిలో సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ప్రారంభోత్సవంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**మంథని, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి):**



పిల్లలు ఆకలితో పాఠశాలకు వెళ్లే పరిస్థితి ఉండకూడదని, ప్రతి ప్రభుత్వ పాఠశాల విద్యార్థికి పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించి వారి ఆరోగ్యం, శారీరక ఎదుగుదలతో పాటు చదువుపై ఏకాగ్రత పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మంథనిలో సింగరేణి సంస్థ




సీఎస్ఆర్ నిధులతో సుమారు రూ.7.5 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌ను సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి మంత్రి ప్రారంభించారు. అనంతరం కిచెన్‌లో తయారు చేసిన అల్పాహారాన్ని విద్యార్థులతో కలిసి మంత్రి స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి









దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ 2011లో హరే రామ హరే కృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆసుపత్రుల్లోని రోగుల సహాయకులకు ఆహారం అందించే కార్యక్రమం ప్రారంభమైందని తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈ కార్యక్రమం అమలు అవుతోందన్నారు. హరే రామ హరే కృష్ణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఏ.సి. భక్తివేదాంత స్వామి ప్రభుపాద 10 మైళ్ల పరిధిలో ఒక్కరు కూడా ఆకలితో ఉండకూడదనే సందేశం తెలంగాణ ప్రభుత్వానికి స్ఫూర్తిగా నిలిచిందని మంత్రి తెలిపారు. హరే రామ హరే కృష్ణ చారిటబుల్ ట్రస్ట్‌తో సమన్వయం చేసుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఆహార భద్రత కల్పించే కార్యక్రమాలను చేపడుతోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో తొలుత కొడంగల్ నియోజకవర్గంలో ప్రయోగాత్మకంగా పాఠశాల విద్యార్థులకు అల్పాహార పథకాన్ని ప్రారంభించామని మంత్రి తెలిపారు. ఈ పథకం అమలుతో కొడంగల్ నియోజకవర్గంలో పాఠశాల విద్యార్థుల హాజరు 21 శాతం పెరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం కొడంగల్‌తో పాటు మధిరలో కూడా అల్పాహార పథకం అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్‌కు ఇచ్చిన సూచనల మేరకు సింగరేణి సంస్థ సీఎస్ఆర్ నిధులతో సుమారు రూ.7.5 కోట్ల వ్యయంతో మంథనిలో ఆధునిక యంత్రాలతో ఈ సెంట్రలైజ్డ్ కిచెన్‌ను ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. ఇక్కడ గంటలో 10 వేల ఇడ్లీలు, 3 వేల దోసెలు, 5,600 పూరీలు తయారు చేసే సామర్థ్యం ఉందన్నారు. విద్యార్థులకు ప్రతిరోజూ విభిన్న రకాల అల్పాహారం అందించేలా ప్రత్యేక మెనూను రూపొందించామని మంత్రి తెలిపారు. వారానికి కనీసం మూడు సార్లు విద్యార్థులకు పాలు అందించే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నామని అన్నారు. పిల్లలకు ప్రతిరోజూ ఒకే రకమైన ఆహారం కాకుండా వివిధ రకాల టిఫిన్లను అందిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి అల్పాహారం తీసుకున్న మంత్రి, వారి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. ఒక విద్యార్థిని గతంలో ఆహారం లేకుండానే పాఠశాలకు హాజరయ్యే పరిస్థితి ఉండేదని తన కష్టాలను మంత్రితో పంచుకుంది. ఇలాంటి పరిస్థితులను విద్యార్థులు ఇకపై ఎదుర్కోకుండా చూడటమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. పోషకాహారంతో కూడిన ఆహారం తీసుకోవడం వల్ల విద్యార్థులు చదువుపై మరింత ఏకాగ్రత సాధించడంతో పాటు మంచి ఆరోగ్యం, శారీరక ఎదుగుదల పొందుతారని మంత్రి అన్నారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అల్పాహార పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సూచనల మేరకు జిల్లాలో విద్యాశాఖకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ పలు కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన అధ్యయనాల ప్రకారం విద్యాశాఖకు సంబంధించిన వివిధ కార్యక్రమాల అమలులో పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలో 3వ స్థానంలో నిలిచిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యపై ప్రత్యేక దృష్టి సారించి కొత్త ఉపాధ్యాయులను నియమించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తోందని కలెక్టర్ తెలిపారు. తాజాగా ప్రారంభించిన అల్పాహార పథకం ద్వారా విద్యార్థుల ఆరోగ్యం, హాజరు, విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు. జిల్లాలో ఉపాధ్యాయులు చేస్తున్న మంచి పనికి రాష్ట్రస్థాయిలో గుర్తింపు లభిస్తోందని కలెక్టర్ తెలిపారు. ఇటీవల రామగుండం ప్రాంతానికి చెందిన ఒక ఉపాధ్యాయుడు ఫిన్‌లాండ్‌లో శిక్షణా కార్యక్రమానికి ఎంపికయ్యారని, భవిష్యత్తులో మరింత మంది ఉపాధ్యాయులు విదేశాల్లో శిక్షణ పొందేలా అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధితో పాటు ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన ఆహారం, నాణ్యమైన విద్య ఉచితంగా అందుతున్నందున తల్లిదండ్రులు ఎలాంటి సందేహాలు లేకుండా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేసి విద్యార్థుల భవిష్యత్తుకు పటిష్ట పునాది వేయడమే లక్ష్యంగా విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మంథని ఆర్డీవో సురేష్, మంథని మున్సిపల్ చైర్మన్ వోద్నాల శ్రీనివాస్, మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, ఆర్.జీ.3 జీఎం మధుసూదన్, తహసిల్దార్ ఆరిపోద్దిన్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# పి ఏ సి ఎస్ చైర్మన్ పదవులపై ఉత్కంఠ

## - హస్తంపై పాత సైకిల్ సవారీ నిజమేనా?

## - సందిగ్ధంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

**మల్యాల,ఆగస్టు 24, ప్రజా జ్యోతి :**

మల్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పదవి ఎవరికి దక్కుతుందనే విషయం రాజకీయ నాయకుల్లో ప్రజల్లో రోజు రోజుకి ఉత్కంఠ రేపుతుంది. నూక పెల్లి, పోతారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పదవులు ప్రకటించినప్పటికీ మల్యాల మండలంలోని తక్కళ్ళపల్లి,మల్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్ పదవులను ఇప్పటికీ కేటాయించకపోవడంతో మండల కాంగ్రెస్ పార్టీలోని నాయకుల మధ్య వాడి వేడి చర్చలు నడుస్తున్నాయి. ఎవరికివారు తమ బల నిరూపణ కోసం స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వద్దకు క్యూ కడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ఒక సీనియర్ నాయకుడు తన పరిస్థితి ఏమిటనేది తెలుసుకోవడానికి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇతర మంత్రుల టచ్ లోకి వెళ్లినట్టు విశ్వసనీయ సమాచారం. తుది నిర్ణయం స్థానిక ఎమ్మెల్యే కావడంతో ఆ సీనియర్ నాయకుడికి వారు సర్ది చెప్పినట్లు తెలుస్తుంది.

**హస్తంపై పాత సైకిల్ సవారీ నిజమేనా?**

కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన నుండి సీనియర్ నాయకులకు పెద్దపీట వేస్తూ అందరిని కలుపుకునే ప్రయత్నం చేస్తున్నా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల్లో అసంతృప్తి ఉందని వాదనలు వినిపిస్తున్నాయి. పార్టీ కష్టకాలంలో తమ ఉనికిని కాపాడుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పార్టీ అధికారంలోకి రావడంతో తమకు పాలకవర్గాలలో అనువైన చోటు లభిస్తుందని ఆశతో ముందుకు సాగారు. కానీ మల్యాల మండలం దానికి విభిన్నంగా "హస్తంపై పాత సైకిల్ సవారి" అనే మాట కాంగ్రెస్ పార్టీ నాయకులకు నిద్ర లేకుండా చేస్తుంది. నూతన మల్యాల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అందరిని కలుపుకొని పార్టీ బలోపేతానికి ముందు సాగుతున్నామననే వాదన వినిపించిన వారిలో మాత్రం ఆ జంకు పోవడం లేదు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులే ఆ పార్టీలోని కార్యకర్తలను హస్తంపై పాత సైకిల్ సవారి నిజమేనా? అనే ప్రశ్నలు సంధిస్తూ వారి భవిష్యత్తుపై అంచనాలు వేసుకుంటున్నారు. దీనికి తగ్గట్టుగా తక్కళ్ళపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పదవికి గత టిడిపి వర్గానికి చెందిన నాయకుడు పేరు వినిపించడం, కొన్ని సమస్యల వల్ల తనను పక్కన పెట్టాల్సిన పరిస్థితి తలెత్తిందన్న వాదనలు వినిపిస్తున్నాయి. తక్కళ్ళపల్లి,మల్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్ పదవులు ప్రకటిస్తే కానీ ఈ వాదనకు పులిస్టాప్ పడే అవకాశం లేదు.

**సందిగ్ధంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడమే ఆలస్యం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ఊహలకు రెక్కలు వచ్చినట్లు, వారి సంతోషానికి అవధులు లేకుండా పోయాయి. ముందు సజావుగా ఉన్న రెండు సంవత్సరాల ప్రయాణం తర్వాత చొప్పదండి నియోజకవర్గం మల్యాల మండల రాజకీయ సమీకరణలతో మేము వెనుకంజలో పడ్డామా? అన్న వాదనలు వ్యక్తం చేస్తున్నట్లు పార్టీ నాయకులలో గుసగుసలు వినిపిస్తున్నాయి. దీనికి తోడుగా మాజీ ఎమ్మెల్సీ పార్టీని వీడి వేరే పార్టీలో చేరడం ఈ వాదనలకు బలం చేకూరుస్తుంది. సందిగ్ధంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ఊహాగానాలకు చెక్ పడాలి అంటే? తక్కళ్ళపల్లి, మల్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్ పదవుల కేటాయింపు తర్వాతనే సాధ్యం అవుతుంది. తాజా మాజీ చైర్మన్ కొనసాగిస్తారా? లేదా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు పట్టం కడతారా? ప్రజల నాడిని బట్టి పదవి కేటాయిస్తారా? అన్న సందిగ్ధంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్ పదవుల ప్రకటన అనంతరం మండలంలోని రాజకీయాల్లో పెను మార్పు జరగనున్నట్లు ప్రజలు పెద్ద ఎత్తున చర్చిస్తున్నారు. దీనికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం,స్థానిక ఎమ్మెల్యే ఎలా? ఆచితూచి అడుగులు వేస్తారో వేచి చూడాల్సి ఉంది. పాలకవర్గాలకు సంబంధించిన కేసు హైకోర్టులో ఉండడం దీనికి కొసమెరుపు.

## రైతుల ప్రయోజనాల కోసం ఎఫ్‌పీఓ ఏర్పాటు చేయాలి

### - కొత్తపేట సర్పంచ్ జి రెడ్డి మహేందర్ రెడ్డి,

**ఎండపల్లి, ఆగస్ట్ 24 ప్రజా జ్యోతి**

రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఎండపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో రైతు ఉత్పత్తిదారుల సంఘం (ఎఫ్‌పీఓ) ఏర్పాటు చేయాలని కోరుతూ కొత్తపేట గ్రామ సర్పంచ్ జి. రెడ్డి మహేందర్ రెడ్డి సోమవారం ఎండపల్లి ఎంపీడీఓకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతు ఉత్పత్తిదారుల సంఘం ఏర్పాటు చేయడం వల్ల రైతులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా అనేక ప్రయోజనాలు చేకూరుతాయని తెలిపారు. రైతులు వ్యవసాయ రంగంలో ప్రభుత్వ పథకాలు, సాంకేతిక సహాయం, మార్కెట్ అవకాశాలను మరింత సులభంగా పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.రైతుల ఆర్థికాభివృద్ధికి దోహదపడేలా ఎఫ్‌పీఓ ఏర్పాటుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.




## తరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో మున్సిపల్ కార్మికులకు రక్షణగా రెయిన్‌కోట్లు

**మెట్‌పల్లి, ఆగస్టు 24, ప్రజా జ్యోతి :**


వర్షాకాల సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని విధి నిర్వహణలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెట్‌పల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో రెయిన్‌కోట్లను పంపిణీ చేశారు. సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి ముఖ్య అతిథిగా పాల్గొని పారిశుద్ధ్య సిబ్బందికి రెయిన్‌కోట్లు అందజేశారు.ఈ సందర్భంగా చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ.. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుద్ధ్య కార్మికులు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. కార్మికుల ఆరోగ్యం, భద్రతకు మున్సిపాలిటీ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. వర్షాకాలంలో విధులు నిర్వహించే సిబ్బందికి అవసరమైన రక్షణ పరికరాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.కార్మికుల సంక్షేమం, సురక్షితమైన పని వాతావరణం కల్పించడమే లక్ష్యంగా మున్సిపాలిటీ పనిచేస్తుందని ఆయన అన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు బత్తుల నరేష్, గుడి కందుల అజయ్, ఖాజా అజీముద్దీన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సురేష్ నాయక్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్‌తో పాటు మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.



## ఓవర్‌లోడ్ రవాణాకు అడ్డుకట్ట వేయాలి

### - ప్రజావాణిలో వినతి

**కొడిమ్యాల,ఆగస్ట్ 24,(ప్రజాజ్యోతి):**



మండలంలో ఓవర్‌లోడ్ గ్రానైట్ టిప్పర్ లారీల రాకపోకలపై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు బండ నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఎంపీడీవో స్వరూపకు వినతిపత్రం అందజేశారు. అధిక లోడుతో గ్రానైట్ లారీలు గ్రామాల గుండా రాకపోకలు సాగించడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వేములవాడ, కొండగట్టు మార్గాల్లో లారీల రాకపోకలు అధికంగా ఉండడంతో భక్తులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఓవర్‌లోడ్ లారీల కారణంగా పలుమార్లు ప్రమాదాలు చోటుచేసుకున్నాయని, ప్రజల భద్రత దృష్ట్యా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.



# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**మెట్‌పల్లి, ఆగస్టు 24,ప్రజా జ్యోతి:**

మున్సిపాలిటీలోని కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించి వారికి న్యాయం చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మైలారపు లింబాద్రిని మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు కోరారు. ఈ సందర్భంగా కార్మికుల పక్షాన పలు డిమాండ్లను చైర్‌పర్సన్ దృష్టికి తీసుకెళ్లారు. అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్, సి డి ఎం ఏ అధికారిక సర్క్యులర్ నంబర్ 1036113/2026/జి 2 ప్రకారం కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికుల వివరాలను ఈపీఎఫ్ , ఈ ఎస్ ఐ పోర్టల్‌లో అప్డేట్ చేసి, ప్రతి కార్మికుడికి పీఎఫ్ స్టేట్‌మెంట్లు (స్లిప్పులు) అందించాలని కోరారు.అలాగే పారిశుద్ధ్య కార్మికులకు విధి నిర్వహణలో అవసరమైన మాస్కులు, గ్లౌజులు, నూనె, సబ్బులు, చెప్పులు క్రమం తప్పకుండా అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్మికులకు జీతం కోత లేకుండా ఏడాదికి 15 రోజుల సాధారణ సెలవులు మంజూరు చేయాలని, వారానికి ఒక రోజు వీక్లీ ఆఫ్, ఏడాదికి 8 జాతీయ పండుగ సెలవులు కల్పించాలని కోరారు.కార్మికుల హక్కులు, సంక్షేమం విషయంలో



మున్సిపల్ అధికారులు సానుకూలంగా స్పందించి, ప్రభుత్వ నిబంధనల మేరకు సమస్యలను పరిష్కరించాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక జిల్లా అధ్యక్షుడు బర్ల లక్ష్మణ్, మెట్‌పల్లి కార్మిక సంఘం అధ్యక్షుడు లంక శ్రీకాంత్, మధురమ్మ, నరసయ్య, పోస లక్ష్మితో పాటు కౌన్సిలర్లు అజీమ్, అజయ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సురేష్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో సమస్యల పరంపర

## -: మేదరలకు ఆసరా పింఛన్ ..- గ్రంథాలయ అభివృద్ధి ..
## - రోడ్ల మరమ్మతులకు వినతులు...
## - రాయికల్ మండలంలో 20 ఫిర్యాదుల స్వీకరణ

**రాయికల్,ఆగస్టు 24 (ప్రజా జ్యోతి)**

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు, సంఘాలు వినతిపత్రాలు అందజేశారు. మొత్తం 20 ఫిర్యాదులు స్వీకరించినట్లు ఎంపీడీవో చిరంజీవి తెలిపారు. మండల నోడల్ అధికారి, ఎంపీడీవో బింగి చిరంజీవికి పలువురు తమ సమస్యలను వివరించారు.




**మేదరలకు ఆసరా పింఛన్ ఇవ్వాలి**

తరతరాలుగా వెదురు వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న మేదర (మహేంద్ర) కులస్తులకు ఆసరా పింఛన్ వర్తింపజేయాలని మండల మహేంద్ర సంఘం అధ్యక్షుడు సిలివేరి సురేష్ కోరారు. ప్లాస్టిక్, స్టీల్, ఫైబర్ వస్తువుల వినియోగం పెరగడంతో సంప్రదాయ వెదురు వృత్తి కుదేలైందని ఆవేదన వ్యక్తం చేశారు. వయసు పైబడిన వారు వెదురు సేకరణకు అడవుల్లోకి వెళ్లడం, జీవనోపాధి పొందడం కష్టంగా మారిందన్నారు. ఇతర సంప్రదాయ వృత్తిదారులకు ప్రభుత్వం అందిస్తున్న తరహాలో తమకు కూడా ఆసరా పింఛన్ అందించి ఆదుకోవాలని కోరారు. వినతిని జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి పంపించాలని విజ్ఞప్తి చేశారు.




**గ్రంథాలయాన్ని ప్రజలకు చేరువ చేయాలి**

రాయికల్ ప్రజా గ్రంథాలయాన్ని ప్రజలకు సులభంగా చేరుకునే ప్రాంతానికి తరలించి అభివృద్ధి చేయాలని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఆడెపు రాజమౌళి కోరారు. ప్రస్తుతం గ్రంథాలయం చిన్న ప్రదేశంలో ఉండటంతో విద్యార్థులు, నిరుద్యోగ యువత, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు పూర్తిస్థాయిలో సేవలు అందడం లేదన్నారు. పోటీ పరీక్షల పుస్తకాలు, సాహిత్య గ్రంథాలు, దినపత్రికలు, ఇతర విజ్ఞాన పుస్తకాలను అందుబాటులో ఉంచాలని విజ్ఞప్తి చేశారు.

**రోడ్లు,బ్రిడ్జిలకు మరమ్మతులు చేపట్టాలి**

మండలంలోని పలు రోడ్లు, బ్రిడ్జిలు దెబ్బతిని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ రాయికల్ మండల శాఖ నాయకులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలను పూర్తి చేసి, దెబ్బతిన్న రోడ్లు, బ్రిడ్జిలకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. మండల అధ్యక్షుడు ఆకుల మహేష్, జిల్లా కార్యదర్శి ఏనుగు ముత్యం రెడ్డి, తిరుపతి నాయక్, వట్టిమల్ల శ్రీనివాస్, ఏనుగు రవీందర్ రెడ్డి, బిక్కు నాయక్ తదితరులు పాల్గొన్నారు.ప్రజావాణిలో అందిన ఫిర్యాదులను పరిశీలించి సంబంధిత శాఖల ద్వారా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వినతిదారులు కోరారు.ప్రజావాణి కార్యక్రమంలో తహసీల్దార్ నాగార్జున, మున్సిపల్ కమిషనర్ మనోహర్, వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహంలోని విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందజేత

- వార్డెన్ మిట్టపల్లి సత్యనారాయణ.

**కాల్వ శ్రీరాంపూర్ ఆగస్టు 24 (ప్రజా జ్యోతి)**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని .ఎస్సీ బాలుర వసతి గృహం లోని. విద్యార్థులకు ప్రభుత్వం నుండి వచ్చిన స్కూల్ బ్యాగులను. వార్డెన్ మిట్టపల్లి సత్యనారాయణ సోమవారం రోజున విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వసతిగృహం సిబ్బంది శ్రీనివాస్. రమేష్. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్ల ఆక్రమణలను తక్షణమే తొలగించాలి: ప్రజావాణిలో మ్యాడ శ్రీనివాస్ పటేల్ డిమాండ్

**బీర్‌పూర్, ఆగస్టు 24 (ప్రజా జ్యోతి):**

తుంగూర్ గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా రోడ్లను ఆక్రమించి నిర్మించిన అక్రమ కట్టడాలను వెంటనే సర్వే చేసి తొలగించాలని కోరుతూ సోమవారం బీర్ పూర్ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు గ్రామస్తులతో కలిసి 3వ వార్డు సభ్యులు మ్యాడ శ్రీనివాస్ పటేల్ లిఖితపూర్వకంగా వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మ్యాడ శ్రీనివాస్ పటేల్ మాట్లాడుతూ.. తుంగూర్ గ్రామ పరిధిలోని ప్రధాన రహదారులు, అంతర్గత సీసీ రోడ్ల వద్ద భవన నిర్మాణ సెట్బ్యాక్ నిబంధనలను కొందరు పూర్తిగా తుంగలో తొక్కారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రోడ్డు సరిహద్దులను లెక్కచేయకుండా శాశ్వత మెట్లు, కాంక్రీట్ ర్యాంపులు, పిల్లర్లు నిర్మించడంతో రహదారులు తీవ్రంగా కుంచించుకుపోయాయని తెలిపారు. దీనివల్ల నిత్యం ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలగడమే కాకుండా, అత్యవసర సమయాల్లో గ్రామంలోకి 108 అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలు, పాఠశాల బస్సులు కూడా రాలేని దుస్థితి ఏర్పడిందని వాపోయారు. అంతేకాకుండా మురుగు కాలువలపై అక్రమంగా చేపట్టిన నిర్మాణాల వల్ల డ్రైనేజీ ప్రవాహం పూర్తిగా స్తంభించి, మురుగునీరు రోడ్లపైకి చేరి ప్రజారోగ్యం ప్రమాదంలో పడుతోందని హెచ్చరించారు. సంబంధిత పంచాయతీ, రెవెన్యూ, సర్వే అధికారులు తక్షణమే తుంగూర్ గ్రామంలో క్షేత్రస్థాయి పరిశీలన జరిపి, ప్రభుత్వ రోడ్డు సరిహద్దులను పక్కాగా నిర్ధారించాలని కోరారు. సెట్బ్యాక్ నిబంధనలు ఉల్లంఘించి చేపట్టిన ఆక్రమణలను యుద్ధప్రాతిపదికన తొలగించి, గ్రామ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మ్యాడ శ్రీనివాస్ పటేల్ తో పాటు పలువురు తుంగూర్ గ్రామ యువత, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ప్రజావాణికి పది దరఖాస్తులు

**కొడిమ్యాల,ఆగస్ట్ 24,(ప్రజాజ్యోతి):**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం పది దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ స్వరూప తెలిపారు.సోమవారం ఉదయం10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించిన కార్యక్రమంలో రెవెన్యూ, అటవీ, రవాణా, విద్యుత్ శాఖలకు సంబంధించిన సమస్యలపై దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సారెస్పీ భూమి కబ్జా.. రైతుల దారి బంద్?

**ఎండపల్లి, ఆగస్ట్ 24,ప్రజా జ్యోతి**

మండలంలోని గుల్లకోటలో ఎస్సారెస్పీకి చెందిన ప్రభుత్వ భూమి, కాలువ స్థలంపై కొందరు అక్రమంగా పాగా వేసి శాశ్వత నిర్మాణాలు చేపట్టారని రైతులు, గ్రామస్థులు ఆరోపించారు. ఆక్రమణలతో పొలాలకు వెళ్లే దారి, సాగునీటి కాలువ మూసుకుపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు, సోమవారం ప్రజావాణిలో ఎండపల్లి ఎంపీడీవో, మండల రెవెన్యూ అధికారికి వినతిపత్రం అందజేశారు. అధికారులు తక్షణమే క్షేత్రస్థాయిలో పరిశీలించి అక్రమ నిర్మాణాలను తొలగించి, రైతుల సాగునీటి కాలువ, రవాణా మార్గాన్ని పునరుద్ధరించాలని కోరారు.




# పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**కోరుట్ల రూరల్, ఆగస్టు 24 (ప్రజా జ్యోతి)**

కోరుట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలో పేకాట స్థావరంపై పోలీసులు దాడి నిర్వహించారు. ఆదివారం రాత్రి సుమారు 8:45 గంటల సమయంలో ఓ ఇంట్లో డబ్బులు పందెంగా పెట్టి మూడు ముక్కల పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది.సమాచారం మేరకు కోరుట్ల పోలీస్‌స్టేషన్ సబ్‌ఇన్‌స్పెక్టర్ జి. శ్యామ్ రాజ్ ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేసి పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి పేకాటకు పందెంగా ఉపయోగిస్తున్న రూ.1,63,100 నగదు, 52 పేక ముక్కలు, 5 మొబైల్ ఫోన్లను పంచనామా ద్వారా స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై సంబంధిత వ్యక్తులపై గేమింగ్ యాక్ట్ నిబంధనల ప్రకారం కేసు నమోదు చేసి, తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.డబ్బులు పందెంగా పెట్టి పేకాట, జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కోరుట్ల పోలీసులు హెచ్చరించారు. ప్రజలు ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, తమ పరిసరాల్లో పేకాట లేదా జూదం నిర్వహిస్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.

# పంచాయతీల ప్రగతికి పకడ్బందీ ప్రణాళిక

## - రామాజీపేట్‌లో ఎంపీడీఓ చిరంజీవి తనిఖీ..
## - అధికారులకు కీలక ఆదేశాలు



**రాయికల్, ఆగస్టు 24 (ప్రజా జ్యోతి)**

గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధితో పాటు పాలనలో పారదర్శకత, ప్రజలకు మెరుగైన సేవలందించడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని రాయికల్ ఎంపీడీఓ బింగి చిరంజీవి సూచించారు. రామాజీపేట్ గ్రామ పంచాయతీని సందర్శించిన ఆయన అభివృద్ధి కార్యక్రమాలు, పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించి అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక (జీపీ శాప్)కు సంబంధించిన వివరాలను రెండు రోజుల్లోగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. గత మూడేళ్లలో చేపట్టిన అభివృద్ధి పనులతో పాటు పంచాయతీ ప్రొఫైల్, ఇతర వివరాలను నమోదు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. తద్వారా పాలనలో జవాబుదారీతనం పెరుగుతుందని తెలిపారు. 2026-27 సంవత్సరానికి సంబంధించిన గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (జీపీడీపీ), 16వ ఆర్థిక సంఘం నిధుల వినియోగ ప్రణాళికలను మూడు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామ అవసరాలు, ప్రజల ప్రాధాన్యతలకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని పేర్కొన్నారు.ప్రతి ఇంటికీ మొబైల్ అనుసంధానం గ్రామంలోని ప్రతి ఇంటి నంబర్‌కు కుటుంబ సభ్యుల మొబైల్ నంబర్‌ను అనుసంధానం చేయాలని సూచించారు. దీనివల్ల ఇంటి పన్ను, మ్యుటేషన్‌తో పాటు ఇతర పంచాయతీ సేవలకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు సకాలంలో చేరవేయవచ్చని తెలిపారు.



**పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి**

వీధులు, డ్రైనేజీలు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుధ్య కార్యక్రమాలను ముమ్మరం చేయాలని ఆదేశించారు. ప్రజారోగ్య పరిరక్షణ కోసం తాగునీటి వనరులు, అవసరమైన ప్రాంతాల్లో క్లోరినేషన్ చేపట్టాలని సూచించారు. జలసిరి కార్యక్రమం కింద పంటకుంటలు, ఇంకుడు గుంతలు, ఊటకుంటల నిర్మాణ పనులను వేగవంతం చేసి వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపునకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ సుష్మా, సర్పంచ్ బెజ్జంకి మోహన్, పంచాయతీ కార్యదర్శి నరేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రూరల్ హెల్త్ కేర్ ఎక్సలెన్స్ అవార్డుతో డాక్టర్ ముత్యాల వెంకటరెడ్డి

**మెట్‌పల్లి, ఆగస్టు 24, ప్రజా జ్యోతి:**




పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో విశేష సేవలందిస్తున్న మెట్‌పల్లి పట్టణంలోని శ్రీ అన్నమయ్య హాస్పిటల్ డాక్టర్ ముత్యాల వెంకటరెడ్డికి వెల్ కేర్ ఇండియా సోషల్ వెల్ఫేర్ ఫౌండేషన్ నేషనల్ ఎక్సలెన్స్ అవార్డు2026 లభించింది. రూరల్ హెల్త్ కేర్ విభాగంలో ఆయన అందిస్తున్న సేవలను గుర్తించిన ఫౌండేషన్ ఈ ప్రతిష్ఠాత్మక అవార్డుకు ఆయనను ఎంపిక చేసింది. హైదరాబాద్‌లో ఆదివారం రాత్రి నిర్వహించిన అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ నరసింహ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ముత్యాల వెంకటరెడ్డికి రూరల్ హెల్త్ కేర్ ఎక్సలెన్స్ అవార్డు2026ను ప్రదానం చేశారు.డాక్టర్ ముత్యాల వెంకటరెడ్డి గత 23 సంవత్సరాలుగా ప్రతి శనివారం పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తూ వస్తున్నారు. అంతేకాకుండా పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా తక్కువ ఖర్చుతో శస్త్రచికిత్సలు నిర్వహిస్తూ సేవా దృక్పథంతో వైద్య వృత్తిని కొనసాగిస్తున్నారు.రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు సేవలందిస్తున్న వైద్యుల సేవలను పరిశీలించిన వెల్ కేర్ ఇండియా సోషల్ వెల్ఫేర్ ఫౌండేషన్ సుమారు 30 మంది వైద్యుల పేర్లను



పరిశీలించి, స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేక సంచికలో డాక్టర్ ముత్యాల వెంకటరెడ్డిని ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ అవార్డును వెల్ కేర్ ఇండియా సోషల్ వెల్ఫేర్ ఫౌండేషన్ ప్రతినిధులు డాక్టర్ సి. సాయిరాం, జెన్ కార్డియా మహారాష్ట్ర ఇండస్ట్రియల్ ప్రతినిధి, డాక్టర్ ధీర్ జావేద్ ఖాన్ (కార్డియాలజిస్ట్) తదితరుల చేతుల మీదుగా డాక్టర్ ముత్యాల వెంకటరెడ్డి అందుకున్నారు.పేద ప్రజలకు వైద్య సేవలను అందించడంలో డాక్టర్ ముత్యాల వెంకటరెడ్డి చేస్తున్న కృషిని ఫౌండేషన్ ప్రతినిధులు అభినందించారు. భవిష్యత్‌లో కూడా శ్రీ అన్నమయ్య హాస్పిటల్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి పేదలకు అండగా నిలవాలని వారు ఆకాంక్షించారు. మెట్‌పల్లి నుంచి జాతీయ స్థాయి అవార్డు అందుకున్న డాక్టర్ ముత్యాల వెంకటరెడ్డిని పట్టణ ప్రజలు, వైద్యులు, వివిధ వర్గాల ప్రతినిధులు అభినందించారు.

# జాతీయ స్థాయిలో సత్తా చాటిన ఎబినేజర్ విద్యార్థులు





**రాయికల్, ఆగష్టు 24 (ప్రజా జ్యోతి)**

రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని ఎబినేజర్ పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో అద్భుత ప్రతిభ కనబరిచారు.గత విద్యా సంవత్సరంలో నిర్వహించిన జాతీయ అబాకస్ పోటీలలో పాఠశాల విద్యార్థులు ప్రతిభతో మెరిశారు. 9వ తరగతి విద్యార్థి నాగ చైతన్య, 4వ తరగతి విద్యార్థిని శ్రీనిత్య, 6వ తరగతి విద్యార్థిని అనన్య, 2వ తరగతి విద్యార్థి పందిరి హానిషిత్ లు ఛాంపియన్‌షిప్ టైటిల్ సాధించారు.అదేవిధంగా జాతీయ స్పెల్ బీ పోటీలలో 6వ తరగతి విద్యార్థిని అనన్య రన్నరప్ గా, 4వ తరగతి విద్యార్థి విశ్వతేజ్ విజేతగా నిలిచి పాఠశాలకు పేరు తెచ్చారు.ఈ ఏడాది నిర్వహించిన స్పెల్ బీ నేషనల్ లెవల్ కాంపిటీషన్ కు ఎంపికై జాతీయ స్థాయిలో బెస్ట్ పెర్ఫార్మర్ అవార్డును దక్కించుకోవడం తమకు ఎంతో గర్వకారణమని పాఠశాల కరస్పాండెంట్ ఇస్సాక్ అబ్రహం, ప్రిన్సిపాల్ సుసీ ఇస్సాక్ తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభకు ముఖ్య అతిథులుగా సర్పంచ్ నీరటి శ్రీనివాస్, ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, గ్రామ సేవా సమితి అధ్యక్షులు అనుపురం చిన్న లింబాద్రిగౌడ్, వార్డు సభ్యులు నిగ భూమేష్, మాజీ సర్పంచ్ మరిపెల్లి నారాయణ గౌడ్, మాజీ ఎంపీటీసీ కొమ్ముల ఆదిరెడ్డి, లు హాజరై విద్యార్థులను ఘనంగా శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం పాఠశాల కరెస్పాండెంట్ ఇసాక్ అబ్రహం ను గ్రామ పెద్దలు శాలువాతో సన్మానించారు. విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు.

# పోలీసులు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలి

## - ఎస్పీ అశోక్ కుమార్ - కొడిమ్యాల పోలీస్ స్టేషన్ తనిఖీ

## - గ్రామాల్లో పోలీసుల నిఘా మరింత పెంచాలి





**కొడిమ్యాల, ఆగస్ట్ 24,(ప్రజాజ్యోతి):**

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించాలని జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ పోలీస్ సిబ్బందికి సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా సోమవారం మండలంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి స్టేషన్ పనితీరును పరిశీలించారు.స్టేషన్‌లో నమోదైన కేసులు, పెండింగ్ కేసుల దర్యాప్తు, నేరాల నియంత్రణ చర్యలు, రికార్డుల నిర్వహణను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, ప్రతి కేసును శాస్త్రీయ ఆధారాలతో విచారించాలని ఆదేశించారు. డయల్112కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించాలని, సంఘటన స్థలానికి త్వరగా చేరుకుని బాధితులకు సత్వర న్యాయం అందేలా చూడాలని సూచించారు. పాత నేరస్తులపై నిరంతర నిఘా కొనసాగించడంతో పాటు గ్రామాలను తరచూ సందర్శించాలని విలేజ్ పోలీస్ అధికారులకు తెలిపారు.ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలకు అవగాహన కల్పించాలని, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. స్టేషన్‌లో పరిశుభ్రత పాటించాలని, సిబ్బంది క్రమశిక్షణ, సమయపాలనకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు.అనంతరం ఎస్పీ పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, సీఐ రాజ్‌కుమార్, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్సై నరేష్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను సకాలంలో పరిష్కరించాలి: కలెక్టర్ సత్యప్రసాద్

**జగిత్యాల టౌన్, ఆగస్టు 24 (ప్రజా జ్యోతి):**

జగిత్యాల రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజల నుండి అందుతున్న వినతులు, ఫిర్యాదుల స్వీకరణ విధానాన్ని పరిశీలించిన ఆయన, అర్జీలను సకాలంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా మండల స్థాయిలో ప్రజావాణిని ప్రారంభించామని, అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో రమాదేవి, తహసీల్దార్ హకీమ్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




# శ్రావణ సోమవారం: పెంబట్ల కోనాపూర్ దుబ్బ రాజేశ్వర స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు

**సారంగాపూర్, ఆగస్టు 24 (ప్రజా జ్యోతి):**



శ్రావణ సోమవారం పురస్కరించుకుని పెంబట్ల కోనాపూర్ లోని శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి దేవస్థానం భక్తులతో కిక్కిరిసిపోయింది. శ్రావణమాసం రెండవ సోమవారం కావడంతో తెలుగు రాష్ట్రాల నలుమూలల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఆలయానికి చేరుకున్న భక్తులు క్యూలైన్లలో వేచి ఉండి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా క్షేత్రంలో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. పలువురు భక్తులు స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అన్న పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మధుకర్, కైలాసము చంద్రశేఖర్ శర్మ, సాగర్ లు భక్తుల గోత్ర నామాలతో వైభవంగా పూజలు జరిపించారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ విస్తృత ఏర్పాట్లు చేసింది. తాగునీరు, క్యూలైన్ల నిర్వహణతో పాటు అన్ని రకాల సౌకర్యాలు కల్పించినట్లు ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ పోరండ్ల శంకరయ్య, కార్యనిర్వహణాధికారి అనూష తెలిపారు. అలాగే, కరీంనగర్ మరియు జగిత్యాల్ నుండి ఆదిలాబాద్ వెళ్లే ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సులకు దేవాలయం వద్ద ప్రత్యేకంగా 'రిక్వెస్ట్ స్టాప్' ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. రవాణా సౌకర్యాన్ని భక్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆలయ కమిటీ కోరింది.

